RNI NO:TELTEL/ 2023/89546



# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 205 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | బుధవారం 3 డిసెంబర్ 2025 | వెల : 4/-

# కేసులు పెడితే భయపడేది లేదు




- ఈ అక్రమ కేసులను ఖండిస్తూ ప్రధానికి లేఖ రాస్తున్నాం
- సోనియా, రాహుల్‌కు తెలంగాణ ప్రజలంతా అండగా నిలబడతాం"
- ఉస్మానియా యూనివర్సిటీకి డిసెంబర్ 7వ తేదీన వెళ్తామని
- ఈ యూనివర్సిటీ అభివృద్ధికి ఎంత ఖర్చు అయినా నిధులు కేటాయిస్తామన్నారు
- ఉస్మానియాను ప్రపంచస్థాయిలో నిలబెడతాం: సీఎం రేవంత్
- ఓఆర్ఆర్ బయటకు పరిశ్రమలు..
- అభివృద్ధి, సంక్షేమం దిశగా ముందుకెళ్తున్నాం
- కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దుతాం
- కోటి మంది మహిళలకు చీరలు అందించడమే తమ లక్ష్యం
- డిసెంబర్ నెలాఖరులోగా మహిళలందరికీ చీరలు అందించాలి

హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలపై కేసులు పెడితే భయపడేది లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నేషనల్ హెరాల్డ్ సిబ్బందికి వీరు ఆర్థిక సహాయం అందించారన్నారు. ప్రైవేట్ సంస్థల్లో పని చేసిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఉండవని.. ఈ నేపథ్యంలో ఎప్పుడో మూతపడిన నేషనల్ హెరాల్డ్ సిబ్బందిని మంచి ఆలోచనతో వీరు ఆర్థికంగా ఆదుకున్నారని గుర్తు చేశారు. పత్రికను తిరిగి నడిపించాలనే ఉద్దేశ్యంతో బోర్డు ఆఫ్ డైరెక్టర్లుగా కొంత మంది కాంగ్రెస్ పార్టీ నేతలను తీసుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఒక పత్రిక ఉండాలని నిర్ణయించి.. నేషనల్ హెరాల్డ్ పత్రిక పునరుద్ధరించే ప్రక్రియను వారు చేపట్టారని సీఎం రేవంత్ రెడ్డి - మిగతా3లో



## తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం

- ఆ ఉద్యోగులు కంప్యూటర్ పరీక్ష పాసవ్వాల్సిందే!
- తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగులకు కంప్యూటర్ పరీక్ష తప్పనిసరి
- ఈ మేరకు ప్రభుత్వం జీఓ నెం. 237 జారీ
- టైపిస్టులు, అసిస్టెంట్లు సహా పలు విభాగాలకు ఈ నిబంధన
- పరీక్షలో ఉత్తీర్ణత సాధించకపోతే చర్యలు తీసుకునే అవకాశం

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనలో సాంకేతికత వినియోగాన్ని పెంచే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, వేగం పెంచే లక్ష్యంతో పలు విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు - మిగతా3లో



## పీఎంవో.. ఇక సేవాతీర్థ్

- 'సేవా తీర్థ్'... ప్రధానమంత్రి కార్యాలయం పేరు మారింది!
- ప్రధాని కార్యాలయ నూతన కాంప్లెక్స్‌కు 'సేవా తీర్థ్'గా నామకరణం
- దేశవ్యాప్తంగా రాజ్‌భవన్ల పేర్లను 'లోక్ భవన్'గా మారుస్తున్న కేంద్రం
- వలసవాద గుర్తులను తొలగించే ప్రక్రియలో భాగంగా ఈ మార్పులు
- ఇప్పటికే రాజ్‌పథ్‌ను కర్తవ్యపథ్‌గా, పీఎం నివాసాన్ని లోక్‌కల్యాణ్ మార్గ్‌గా మార్పు
- ప్రజలకు సేవ అందించడమే ప్రభుత్వ లక్ష్యమనే సందేశం


## పవన్ వ్యాఖ్యలు.. చంద్రబాబు స్పందించాలి



- పవన్ కళ్యాణ్ 'దిష్టి' వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర ఆగ్రహం
- రెండు రాష్ట్రాల మధ్య సంబంధాలను దెబ్బతీసేలా వ్యాఖ్యలున్నాయని విమర్శ
- మీ తుపానుకు మేం ఏమీ అనలేదు.. మేమెందుకు దిష్టి పెడతామంటూ ఫైర్
- పవన్ వెంటనే క్షమాపణ చెప్పాలని, చంద్రబాబు స్పందించాలని డిమాండ్
- ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు అన్నదమ్ముల్లాంటివి


సిద్ధిపేట

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు రాజకీయాల్లో దుమారం రేపుతున్నాయి. గోదావరి జిల్లాల్లో కనిపించే పచ్చదనంపై తెలంగాణ నాయకులు దిష్టి పెట్టారని.. నరుడి దిష్టికి రాయి కూడా పగిలిపోతుందని అంటారు అని పవన్ చేసిన కామెంట్లపై తెలంగాణ నాయకులు భగ్గుమంటున్నారు. పవన్ వ్యాఖ్యలపై తాజాగా మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. మంత్రి పొన్నం? ప్రభాకర్ సిద్దిపేటలోని హుస్నాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ..'తెలంగాణ ప్రజలకు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ క్షమాపణలు చెప్పాలి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలు అన్నదమ్ముల - మిగతా3లో



## 'సర్'పై చర్చకు ప్రభుత్వం అంగీకారం

- 9న లోక్‌సభలో డిబేట్!
- తొలిరోజే 'సర్'పై చర్చించాల్సిందేనని ప్రతిపక్షాలు డిమాండ్
- చర్చకు ప్రభుత్వం విముఖం కాదు
- కాలపరిమితిని నిర్దేశించాలనుకోవడం మాత్రం తగదు



## ఇక హైవేలపై జర్నీ సేఫ్..!

- ఎన్‌హెచ్‌ఏఐ, రిలయన్స్ జియో మధ్య కీలక ఒప్పందం..!
- వంటి ప్రమాదకర ప్రాంతాల సమాచారం ఇకపై నేరుగా మొబైల్‌కు పంపనున్నారు
- మొత్తం వ్యవస్థ జియో ప్రస్తుత 4జీ, 5జీ టెలికాం ఫెసిలిటీపై ఆధారపడి నడుస్తుంది
- ప్రయాణికులు ఎస్ఎంఎస్, వాట్సాప్, హై ప్రయారిటీ కాల్స్ ద్వారా ముందస్తు హెచ్చరికలు

## కేంద్రం ఇప్పటి వరకు ఏ సిటీకి నిధులు ఆపలేదు



- తెలంగాణ అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు
- ఇప్పటి వరకు కేంద్రం ఏ సిటీకి నిధులు ఆపలేదు
- ఫ్యూచర్ సిటీ ఎవరిని అడిగి కడుతున్నారు
- నేషనల్ హెరాల్డ్ భూముల లెక్కలు ఎవరికీ తెలియదు
- సుప్రీంకోర్టు తీర్పు ద్వారానే ఈ కుంభకోణం వెలుగులోకి వచ్చింది

హైదరాబాద్

ఫ్యూచర్ సిటీకి నిధులు ఇవ్వకపోతే భాజపాని భూస్థాపితం చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించడం పట్ల ఆ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ సమాజమే రేవంత్‌రెడ్డి సర్కార్‌ని భూస్థాపితం చేస్తుందన్నారు. ఇప్పటి వరకు కేంద్రం ఏ సిటీకి నిధులు ఆపలేదన్నారు. ఫ్యూచర్ సిటీ ఎవరిని అడిగి కడుతున్నారని ప్రశ్నించారు. నేషనల్ హెరాల్డ్ కేసుపై రామచందర్‌రావు - మిగతా3లో

## ఇమ్రాన్ ఖాన్ బతికే ఉన్నారు!

- నెల రోజుల ఉత్కంఠకు తెర
- ఇమ్రాన్ ఖాన్ మృతి చెందారన్న వదంతులకు తెర
- రావల్పిండి జైల్లో సోదరి ఉజ్మా ఖాన్‌తో ఇమ్రాన్ భేటీకి అనుమతి
- 25 రోజులుగా కనిపించకపోవడంతో పెరిగిన అనుమానాలు
- ఆయన జనాదరణకు భయపడే ప్రభుత్వం ఒంటరిని చేసిందని పార్టీ ఆరోపణ



# సర్పంచ్‌లు మంచోళ్లు ఉంటేనే గ్రామాలు అభివృద్ధి

- "తెలంగాణ ఉద్యమానికి పునాది రాయి పడింది ఇక్కడే
- రాష్ట్ర ప్రజల చిరాకాల వాంఛ నెరవేర్చిన మన్మోహన్‌సింగ్ పేరుతో ఎర్త్ సైన్స్ వర్సిటీ ఏర్పాటు చేసుకోవడం గర్వకారణం
- ఎడ్యుకేషన్, ఇరిగేషన్ రంగాలే ప్రపంచపటంలో తెలంగాణను నిలబెడుతున్నాయి
- ఎడ్యుకేషన్, ఇరిగేషన్ రంగాలే ప్రపంచపటంలో తెలంగాణను నిలబెడుతున్నాయి
- ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేస్తాం.



కొత్తగూడెం

ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపే బాధ్యత తనదేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కొత్తగూడెంలో ఎర్త్ సైన్సెస్ వర్సిటీని ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. 60 ఏళ్ల స్వరాష్ట్ర కలను తీర్చింది ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్.. అందుకే దేశంలో ఉన్న ఏకైక ఎర్త్ సైన్స్ వర్సిటీకి ఆయన పేరు పెట్టామని తెలిపారు. "తెలంగాణ ఉద్యమానికి పునాది రాయి పడింది ఇక్కడే. రాష్ట్ర ప్రజల చిరాకాల వాంఛ నెరవేర్చిన మన్మోహన్‌సింగ్ పేరుతో ఎర్త్ సైన్స్ వర్సిటీ ఏర్పాటు చేసుకోవడం గర్వకారణం. ఎడ్యుకేషన్, ఇరిగేషన్ రంగాలే ప్రపంచపటంలో తెలంగాణను నిలబెడుతున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేస్తాం. భద్రాచలం రాముల వారి సాక్షిగా చెబుతున్నా.. అన్ని జిల్లాలతో పాటు - మిగతా3లో

# ఇమ్రాన్ ఖాన్ బతికే ఉన్నారు!

పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్యం, ఉనికిపై నెలకొన్న తీవ్ర ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. ఇమ్రాన్‌తో రావల్పిండిలోని అదియాలా జైల్లో భేటీ అయ్యేందుకు ఆయన సోదరి డాక్టర్ ఉజ్మా ఖాన్‌తో అనుమతి లభించింది. దీంతో ఆయన జైల్లోనే మరణించారంటూ గత కొన్ని రోజులుగా సాగుతున్న ప్రచారానికి ఫుల్‌స్టాప్ పడింది. గత 25 రోజులుగా ఇమ్రాన్ ఖాన్ బయటి ప్రపంచానికి కనిపించకపోవడంతో ఆయన ఆరోగ్యంపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఆయన జైల్లోనే మరణించి ఉండొచ్చని, ఈ వార్త బయటకు వస్తే తీవ్ర నిరసనలు వెల్లువెత్తుతాయనే భయంతో ప్రభుత్వం ఈ విషయాన్ని దాచిపెడుతోందని సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరిగింది. ముఖ్యంగా ఆఫ్ఘనిస్థాన్‌కు చెందిన సోషల్ మీడియా ఖాతాల నుంచి ఈ వదంతులు మొదలయ్యాయి. ఇమ్రాన్ ఖాన్




జనాదరణకు పాక్ ప్రభుత్వం భయపడుతోందని, అందుకే ఆయన్ను ఏకాకిని చేసి, దేశం విడిచి వెళ్లేలా ఒత్తిడి తెస్తోందని ఆయన పార్టీకి చెందిన సెనేటర్ ఖుర్రం జీషాన్ ఆరోపించారు. అందుకే ఆయన ఫొటోలు గానీ, వీడియోలు గానీ విడుదల చేయడం లేదని అన్నారు. ఇంతకుముందు ఇమ్రాన్‌ను కలిసేందుకు వెళ్లిన ఆయన సోదరీమణులపై దాడి జరగడంతో అనుమానాలు మరింత బలపడ్డాయి. ఈ నేపథ్యంలో ఇమ్రాన్ ఖాన్‌కు న్యాయం చేయాలని కోరుతూ ఆయన పార్టీ పాకిస్థాన్ తెహ్రీక్-ఏ-ఇన్సాఫ్ (పీటీఐ) కార్యకర్తలు ఇస్లామాబాద్ హైకోర్టు వద్ద నిరసనలు చేపట్టారు. ప్రభుత్వం పెద్ద సభలపై నిషేధం విధించినప్పటికీ వారు వెనక్కి తగ్గలేదు. ఈ క్రమంలో పెరిగిన ఒత్తిడితో ప్రభుత్వం దిగివచ్చి, ఆయన సోదరిని కలిసేందుకు అనుమతి ఇచ్చింది. 72 ఏళ్ల ఇమ్రాన్ ఖాన్.. 2022లో అవిశ్వాస తీర్మానంలో అధికారం కోల్పోయిన తర్వాత నమోదైన అవినీతి కేసుల కింద 2023 ఆగస్టు నుంచి జైల్లో ఉన్నారు. ఈ కేసులన్నీ రాజకీయ ప్రేరేపితమైనవని ఆయన కొట్టిపారేస్తున్నారు.

## హమాస్ తరహాలో దాడికి ప్రయత్నం

# విచారణలో విస్తుపోయే నిజాలు

**శ్రీనగర్ :** దేశ రాజధాని ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు ఘటనపై దర్యాప్తులో విస్మయానికి గురిచేసే వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా, సహ- నిందితుడు ఫోన్‌లోని డ్రోన్ ఫోటోలు.. హమాస్ తరహా ఆయుధాల ఆధారాలను బయటపెట్టాయి. జమ్మూ కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాకు చెందిన జాసిర్ బిలాల్ వనీ అలియాస్ డానిష్.. తన ఫోన్‌లోని హమాస్ తరహా ఆయుధ డ్రోన్ల వాడకానికి సంబంధించిన ఆధారాలను డిలీట్ చేయడానికి ప్రయత్నించాడు. కానీ, జాతీయ దర్యాప్తు సంస్థ (ఔఎం) డానిష్ ఫోన్ నుంచి డ్రోన్ ఫోటోలను స్వాధీనం చేసుకుంది. ఈ ఫోటోలు హమాస్ వాడే డ్రోన్ల తరహాలోనే ఉన్నాయని ఎన్ఐఏ గుర్తించింది. ఈ డ్రోన్ల ద్వారా పేలుళ్లకు పాల్పడేందుకు ఉగ్రవాదులు ప్రయత్నించినట్లు దర్యాప్తులో వెల్లడయ్యింది. డానిష్ ఫోన్ నుంచి తొలగించిన ఫోల్డర్‌లో డ్రోన్లు, రాకెట్ లాంచర్లకు సంబంధించిన అనేక ఫోటోలు, వీడియోలు ఉన్నాయని అధికారులు తెలిపారు. డ్రోన్లలో పేలుడు పదార్థాలను ఎలా అమర్చాలో తెలిపే వీడియోలు కూడా లభించాయి. వీటిని ఒక యాప్ ద్వారా తన సహచరులకు డానిష్ పంపినట్లు సమాచారం. ఈ యాప్‌లో కొన్ని విదేశీ నంబర్లు కూడా ఉన్నట్టు దర్యాప్తులో తేలింది. 25 కిలోమీటర్ల దూరం ప్రయాణించగల అధునాతన డ్రోన్ల తయారీకి ఉగ్రవాదులు ప్రయత్నించినట్లు గుర్తించింది. హమాస్ ఉపయోగించే గ్లైడింగ్ రాకెట్ల తరహా రాకెట్లను కూడా వీరు అధ్యయనం చేసినట్లు అధికారులు ధ్రువీకరించారు. ఈ దాడి వెనుక పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థ జైషే మొహమ్మద్ హస్తం ఉన్నట్టు గుర్తించిన



సంగతి తెలిసిందే.ఇండొవింగ్స్ సీఈఓ పరాస్ జైన్ ప్రకారం.. ఈ రాకెట్లను ఉపరితలం నుంచి లేదా చేతితోనూ ప్రయోగించవచ్చు. ఇవి గైడెడ్ మిస్సైల్స్‌కు తక్కువ ఖర్చుతో కూడుకున్న ప్రత్యామ్నాయాలు. 20 సెకన్లకు ఒకటి చొప్పున నిమిషంలో మూడు రాకెట్లను ప్రయోగించవచ్చని ఆయన తెలిపారు. హమాస్ వీటిని పెద్ద సంఖ్యలో ఉపయోగిస్తుందని, ఎందుకంటే ఇవి విస్తృత ప్రాంతాన్ని ప్రభావితం చేసి, వేగంగా నష్టాన్ని కలిగిస్తాయని ఆయన చెప్పారు.జమ్మూ కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా ఖాజీగండ్‌కు చెందిన డానిష్ అసలు పేరు జాసిర్ బిలాల్ వనీ. ఢిల్లీ పేలుడు వెనుక చురుకుగా వ్యవహరించి, ఉగ్రవాది డాక్టర్ ఉమర్ ఉన్ నబీతో కలిసి వ్యూహరచన చేసినట్టు ఎన్ఐఏ ప్రకటించింది. డ్రోన్ల మార్పిడిలో డానిష్ నిపుణుడు. ఉగ్రదాడులకు సాంకేతిక సహాయం అందించేలా డ్రోన్లను మార్పులు చేయడం, రాకెట్లను తయారు చేయడానికి ప్రయత్నించడం వంటివి చేశాడని ఎన్ఐఏ తెలిపింది. భారీ బ్యాటరీలతో శక్తివంతమైన డ్రోన్లను తయారు చేయడానికి ప్రయత్నించాడని, కెమెరాలతో పాటు ఎక్కువ బరువున్న బాంబులను వాటి ద్వారా తీసుకెళ్లొచ్చని సమాచారం. చిన్న, ఆయుధాలు అమర్చిన డ్రోన్లను తయారు చేయడంలో అతడికి అనుభవం ఉందని తెలిసింది. డానిష్‌ను నవంబర్ 17న శ్రీనగర్‌లో ఎన్ఐఏ బృందం అరెస్టు చేసింది.

# పార్లమెంట్‌ను కుదిపేసిన సంచార్ సాథీ

**న్యూఢిల్లీ :** భారత్‌లో విక్రయించే అన్ని కొత్త స్మార్ట్‌ఫోన్లలో 'సంచార్ సాథీ' యాప్‌ను ప్రీ-ఇన్‌స్టాల్ చేయాలని కేంద్రం వెలువరించిన ఉత్తర్వులపై దుమారం రేగుతోంది. పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు ఈ ఉత్తర్వులపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. తప్పనసరిగా ఫోన్‌లో ఉండాలనే ఆదేశాలు రాజ్యాంగం కల్పించిన వ్యక్తిగత గోప్యత హక్కును ఉల్లంఘించడమేనని ఆరోపిస్తూ, వినియోగదారుల కదలికలపై నిఘా పెడుతుందని విమర్శించాయి. అయితే, అవసరం లేదనుకుంటే యాప్‌ను తొలగించుకోవచ్చని కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా స్పష్టం చేశారు.' సంచార్ సాథీ ' అంశం పార్లమెంట్‌ను కుదిపేస్తోంది. భారత్‌లో విక్రయించే అన్ని కొత్త స్మార్ట్‌ఫోన్లలో సంచార్ సాథీ యాప్‌ను ప్రీ-ఇన్‌స్టాల్ చేయాలంటూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడంపై విపక్షాలు మండిపడుతున్నాయి. ఇది రాజ్యాంగం కల్పించిన వ్యక్తిగత గోప్యత హక్కును ఉల్లంఘించడమేని ఆరోపిస్తున్నాయి. దీనిపై పార్లమెంట్‌లో మంగళవారం తీవ్ర చర్చ జరిగింది. ప్రతిపక్ష ఇండియా కూటమి పార్టీలు సభా కార్యక్రమాలను అడ్డుకోవడంతో సభలో తీవ్ర గందరగోళం నెలకుంది. ఈ అంశంపై వాయిదా తీర్మానం పెట్టిన కాంగ్రెస్.. సంచార్ సాథీపై విస్తృత చర్చ జరపాలని డిమాండ్ చేసింది.ఫోన్ యూజర్ల కదలికలు, సందేశాలు, కాల్స్‌పై నిఘా పెడుతుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఇదొక డిస్టోపియన్ టూల్ అని దుయ్యబట్టారు. ప్రతి భారతీయుడిపైనా నిఘా పెట్టడమే కాకుండా వారి ఆర్థిక హక్కులపై దాడిగా వేణుగోపాల్






అభివర్ణించారు. దీని అమలు రాజ్యాంగ విరుద్ధమని ఆయన విమర్శించారు. ఈ అంశంపై రాజ్యసభలో కాంగ్రెస్ ఎంపీ రేణుక చౌదరి వాయిదా తీర్మానం ఇచ్చారు. ఇది దారుణమైన పరిణామని, భవిష్యత్తుల్లో నియంతతృత్వానికి దారితీస్తుందని శివసేన ఎంపీ ప్రియాంక చతుర్వేది ధ్వజమెత్తారు. ప్రజల గోప్యతను హరిస్తుందని దుయ్యబట్టారు. అలాగే, టీఎంసీ ఎంపీ సాగరిక ఘోష్ కూడా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.ఈ నేపథ్యంలో కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా స్పష్టతనిచ్చారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అవసరం లేదనుకుంటే యూజర్లు సంచార్ సాథీ యాప్‌ను తొలగించుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. 'దాన్ని యాక్టివేట్ చేయకండి (సంచార్ సాథీ). యాప్‌ను మీ ఫోన్‌లో ఉంచడం.. తొలగించడం అంతా మీ ఇష్టం. ఉదాహరణకు మీరు ఫోన్ కొన్నప్పుడు, చాలా యాప్ లు ముందే ఇన్‌స్టాల్ అయి ఉంటాయి.. గూగుల్ మ్యాప్స్ కూడా వస్తుంది.. గూగుల్ మ్యాప్స్‌ను వాడకూడదు అనుకుంటే దాన్ని తొలగించుకోవచ్చు' అని అన్నారు. ఆండ్రాయిడ్ ఫోన్ల నుంచి గూగుల్ మ్యాప్‌లను డిలీట్ చేయడం సాధ్యం కాదు. కానీ, దాన్ని డిసేబుల్ చేయవచ్చు. ఐఫోన్లలో మాత్రం గూగుల్ మ్యాప్స్‌ను పూర్తిగా డిలీట్ చేయొచ్చు. మంత్రి మాత్రం సంచార్ సాథీకి సంబంధించిన అపోహలను తొలగించడానికి తాను ప్రయత్నిస్తున్నానని చెప్పారు. "ఇది వినియోగదారుల భద్రతకు సంబంధించిన అంశం. ఇందులో ఏది తప్పనిసరి కాదు. ఇష్టం లేకుంటే మీరు రిజిస్టర్ చేసుకోవద్దు.. అది అలా డార్మెంట్‌గా ఉంటుంది. మీకు డిలీట్ చేయాలనిపిస్తే, డిలీట్ చేయండి. కానీ దేశంలోని ప్రతి వ్యక్తికి మోసాల నుంచి తమను రక్షించడానికి ఒక యాప్ ఉందని తెలియదు. అందుకే ఈ సమాచారాన్ని విస్తృతంగా తెలియజేయడం మా బాధ్యత' అని ఆయన కేంద్రం మార్గదర్శకాలపై వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు.

## పుతిన్‌కు ఫుడ్, వాటర్, టాయ్ లెట్స్ అన్నీ రష్యా నుంచే

**న్యూఢిల్లీ :** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ డిసెంబర్ 4, 5 తేదీల్లో భారత్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటన సందర్భంగా ఆయన భద్రత కోసం ఏర్పాటు చేస్తున్న ఏర్పాట్లు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. ఆయన తాగే నీరు, తినే ఆహారం మాత్రమే కాదు.. ఉపయోగించే టాయిలెట్‌ను కూడా రష్యా నుంచే ప్రత్యేకంగా తీసుకురానుండటం ఆయన భద్రతా ప్రమాణాల తీవ్రతను తెలియజేస్తోంది.విదేశీ పర్యటనల్లో పుతిన్ భద్రతను ప్రెసిడెన్షియల్ సెక్యూరిటీ సర్వీస్ పర్యవేక్షిస్తుంది. అధ్యక్షుడి రాకకు నెల రోజుల ముందే ఒక బృందం ఆతిథ్య దేశానికి చేరుకొని, ఆయన బస చేసే హోటల్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేస్తుంది. ఆయన వాడే సబ్బులు, షాంపూల నుంచి టూత్‌పేస్ట్ వరకు అన్నీ రష్యా నుంచే తెచ్చి హోటల్ గదిలో అమర్చుతారు. భద్రతా కారణాల దృష్ట్యా పుతిన్ మొబైల్ ఫోన్ ఉపయోగించరు. అత్యంత సురక్షితమైన కమ్యూనికేషన్ లైన్ ద్వారానే సంభాషణలు జరుపుతారు. ఇందుకోసం ఆయన గదిలోనే ప్రత్యేక టెలిఫోన్ బూత్‌ను ఏర్పాటు చేస్తారు.పుతిన్ ప్రయాణించే ఇల్యూషిన్ ఐఎల్-96-300పీయూ విమానాన్ని 'ఎగిరే క్రెమ్లిన్' అని పిలుస్తారు. ఇందులో సమావేశ గదులు, జిమ్, మెడికల్ రూమ్‌తో పాటు అణుదాడికి



ఆదేశాలు జారీ చేసే 'న్యూక్లియర్ కమాండ్ బటన్' కూడా ఉంటుంది. ఆయన విమానానికి యుద్ధ విమానాలు ఎస్కార్ట్‌గా ఉంటాయి. సాంకేతిక సమస్యలు ఎదురైతే, ప్రత్యామ్నాయంగా మరో విమానాన్ని కూడా వెంట తీసుకువస్తారు.పర్యటనలో పుతిన్ ప్రయాణించే 'ఆరస్ సెనెట్' కారును కూడా రష్యా నుంచే తీసుకొస్తారు. ఈ కారు బుల్లెట్లు, గ్రెనేడ్లు, రసాయన దాడులను సైతం తట్టుకోగలదు. నాలుగు టైర్లు పంక్చర్ అయినా ఆగకుండా ప్రయాణించగలదు. ఇక ఆహారం విషయానికొస్తే, రష్యా నుంచి తెచ్చిన పదార్థాలను ప్రత్యేక చెఫ్‌లు వండుతారు. వండిన ఆహారాన్ని పుతిన్ తినే ముందు పరీక్షించడానికి ఒక మొబైల్ ల్యాబ్‌ను కూడా ఏర్పాటు చేస్తారు. బహిరంగ కార్యక్రమాల్లో బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ ధరించే పుతిన్ చుట్టూ ఎల్లప్పుడూ నాలుగంచెల భద్రతా వలయం ఉంటుంది.

## పీఎంవో.. ఇక సేవాతీర్థ్




**ఢిల్లీ:** దేశంలో వలసవాద గుర్తులను చెరిపేసే ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం వేగవంతం చేసింది. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో రాజ్‌భవన్ల పేర్లను 'లోక్ భవన్'లుగా మార్చిన కేంద్రం, తాజాగా ప్రధానమంత్రి కార్యాలయ (పీఎంవో) నూతన కాంప్లెక్స్‌కు కూడా కొత్త పేరును ఖరారు చేసింది. సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న ఈ భవన సముదాయానికి 'సేవా తీర్థ్' అని నామకరణం చేయనున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ అనుసరించే 'ప్రజలే ప్రథమం' అనే విధానానికి, నిస్వార్థ సేవకు ప్రతీకగా ఈ పేరును ఎంపిక చేశారు. నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్న ఈ కాంప్లెక్స్‌లో పీఎంవోతో పాటు కేబినెట్ సెక్రటేరియట్, జాతీయ భద్రతా మండలి కార్యాలయం ఉంటాయి. ప్రపంచ నేతలతో ఉన్నత స్థాయి సమావేశాల కోసం 'ఇండియా హౌస్' కూడా దీనిలో భాగంగా ఉంటుంది. గత కొద్ది రోజులుగా ఉత్తరాఖండ్, కేరళ, త్రిపుర, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లోని రాజ్‌భవన్ల పేర్లను 'లోక్ భవన్'గా మార్చిన విషయం తెలిసిందే. ఈ పరంపరలోనే పీఎంవోకు కూడా కొత్త పేరు పెట్టారు. గతంలో ప్రధాని మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ప్రధాని నివాసం ఉండే రేస్ కోర్స్ రోడ్డును 'లోక్ కల్యాణ్ మార్గ్'గా, చారిత్రక రాజ్‌పథ్‌ను 'కర్తవ్య పథ్'గా, సెంట్రల్ సెక్రటేరియట్‌ను 'కర్తవ్య భవన్'గా మార్చింది. 'రాజ్' (పాలన) స్థానంలో 'సేవ', 'కర్తవ్యం', 'లోక్' (ప్రజలు) వంటి భావనలకు ప్రాధాన్యమిస్తూ పాలనా కేంద్రాలకు కొత్త పేర్లు పెడుతున్నారు. అధికారం కాకుండా బాధ్యత, సేవకే ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్న సందేశాన్ని ఈ మార్పుల ద్వారా స్పష్టం చేస్తున్నారు.

## ఇక హైవేలపై జర్నీ సేఫ్..!



దేశంలోని హైవే నెట్‌వర్క్‌లో ప్రయాణం సురక్షితంగా మార్చే లక్ష్యంతో కొత్త మొబైల్ ఆధారిత భద్రతా హెచ్చరిక వ్యవస్థను అభివృద్ధి చేయడానికి నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా రిలయన్స్ జియోతో ఒప్పందం కుదుర్చుకున్నది. ఎంవోయూ ప్రకారం.. ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలు, పొగమంచు, రోడ్లపైకి పశువులు, సడెన్ డైవర్షన్స్ వంటి ప్రమాదకర ప్రాంతాల సమాచారం ఇకపై నేరుగా మొబైల్‌కు పంపనున్నారు. ఈ వ్యవస్థతో కొత్తగా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదు. మొత్తం వ్యవస్థ జియో ప్రస్తుత 4జీ, 5జీ టెలికాం ఫెసిలిటీపై ఆధారపడి నడుస్తుంది. ప్రయాణికులు ఎస్ఎంఎస్, వాట్సాప్, హై ప్రయారిటీ కాల్స్ ద్వారా ముందస్తు హెచ్చరికలు స్వీకరిస్తారు. దాంతో ప్రయాణికులు తమ వాహనాల వేగాన్ని తగ్గించడంతో పాటు ప్రమాదకరమైన ప్రాంతాల్లో జాగ్రత్తగా నడిపేందుకు అవకాశం ఉంటుంది. ఈ సర్వీస్‌ని క్రమంగా నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా డిజిటల్ ప్లాట్‌ఫారమ్స్, హైవేయాత్ర యాప్, నేషనల్ హైవే ఎమర్జెన్సీ నంబర్ 1033తో అనుసంధానిస్తారు. ఈ ఆటోమేటిక్ అలర్ట్ సిస్టమ్ తొలి దశ ఎంపిక చేసిన ఎన్‌హెచ్ఏఐ ప్రాంతీయ కార్యాలయాల్లో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభం కానున్నది. ఈ ట్రయల్స్ ప్రమాద ప్రదేశాలను గుర్తించడంతో పాటు వారికి ఎలాంటి హెచ్చరికలు పంపాలో నిర్ణయిస్తారు. ఆ తర్వాత జాతీయ రహదారి నెట్‌వర్క్‌కు విస్తరిస్తారు. ఇప్పటికే ఉన్న అన్ని నిబంధనలు, డేటా ప్రొటెక్షన్ స్టాండర్డ్స్‌కు అనుగుణంగా ఉంటుందని హైవేస్ అథారిటీ స్పష్టం చేసింది. భవిష్యత్తులో ఇతర టెలికాం కంపెనీలు కూడా ఈ వ్యవస్థలో చేర్చనున్నారు. ఎన్‌హెచ్ఏఐ, జియో మధ్య ఈ ఎంవోయూ జాతీయ రహదారులపై ప్రయాణాన్ని సురక్షితంగా మార్చే దిశగా కీలకమైన ముందడుగని.. ఇకపై ఎలాంటి అదనపు ఏర్పాట్లు చేయాల్సిన అవసరం లేకుండానే ఆయా రోడ్లపై డ్రైవర్లు రియల్ టైమ్ ద్వారా హెచ్చరికలను అందుకోనున్నారు. దాంతో ప్రమాదాలు తగ్గుతాయని భావిస్తున్నారు.

## 'సర్'పై చర్చకు ప్రభుత్వం అంగీకారం



**ఢిల్లీ:** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో చర్చించేందుకు అధికార పక్షం అంగీకరించింది. ఈ విషయాన్ని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాతో మంగళవారం సమావేశమైన అనంతరం కాంగ్రెస్ నేత కె.సురేశ్ వెల్లడించారు. డిసెంబర్ 8న వందేమాతరంపై, 9న ఎన్నికల సంస్కరణలపై లోక్‌సభలో చర్చ జరగనున్నట్లు తెలిపారు. పార్లమెంటు శీతాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమైన విషయం తెలిసిందే. తొలిరోజే 'సర్'పై చర్చించాల్సిందేనని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ ఆందోళనల మధ్య సభ మంగళవారానికి వాయిదా పడింది. అటు రాజ్యసభలోనూ ఇదే అంశంపై చర్చకు విపక్షం పట్టుబట్టి చివరకు వాకౌట్ చేసింది. చర్చకు ప్రభుత్వం విముఖం కాదని, కాలపరిమితిని నిర్దేశించాలనుకోవడం మాత్రం తగదని అధికారపక్షం పేర్కొంది. రెండోరోజు సమావేశాల్లోనూ ఇవే అంశాలపై విపక్షాలు ఆందోళనకు దిగడంతో స్పీకర్ అఖిలపక్ష సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఎట్టకేలకు అధికార పక్షం చర్చకు అంగీకరించింది. అయితే, ప్రత్యేకంగా 'సర్'పై కాకుండా.. ఎన్నికల సంస్కరణలు అనే విస్తృత అంశాన్ని సభ ముందు ఉంచనున్నట్లు తెలుస్తోంది.

సూర్య

బుధవారం 3 డిసెంబర్ 2025

# ఔటర్ రింగు రోడ్డు వరకు సిటీనే



**హైదరాబాద్ :** హైదరాబాద్ మహానగర పాలక సంస్థ పరిధిని విస్తరించి, ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న 27 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను విలీనం చేసేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ మేరకు నవంబర్ 25న జీహెచ్ఎంసీ జనరల్ బాడీ సమావేశంలోనూ ఈ అంశాన్ని టేబుల్ ఎజెండాగా పెట్టి ఆమోదించారు. అయితే, కాగితంపై ఈ నిర్ణయం ఎంత అద్భుతంగా కనిపిస్తుందో.. ఆచరణలో దీని వెనుక అంతటి కఠినమైన సవాళ్లు ఉన్నాయన్నది పాలనా నిపుణుల మాట. అసలు ప్రభుత్వం ఎందుకు ఈ నిర్ణయం తీసుకుంది.. దీని వల్ల సామాన్యుడికి ఒరిగేదేంటి..? క్షేత్రస్థాయిలో ఎదురయ్యే చిక్కుముడులేంటి..? జీహెచ్ఎంసీని విస్తరించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణ యం వినడానికి బాగానే ఉన్నా.. ఆచరణ లో మాత్రం అడుగడుగునా సవాళ్లు ఎదురుకానున్నాయి. జీహెచ్ఎంసీ పరిధిలో ప్రస్తుతం కోటికి పైగా జనాభా ఉంది. విస్తరణ తర్వాత 2 కోట్లకు పెరగనుంది.అంటే రాష్ట్ర మొత్తం జనాభాలో దాదాపు సగం జీహెచ్ఎంసీ పరిధిలోనే ఉంటుంది. జీహెచ్ఎంసీ పరిధి ప్రస్తుతం 650 చదరపు కిలోమీటర్లు. విస్తరణ తర్వాత దాదాపు 2,735 చదరపు కిలోమీటర్ల వరకు ఉండనుంది. ప్రస్తుతం జీహెచ్ఎంసీ వార్షిక బడ్జెట్ 8 వేల కోట్లు దాటగా.. విస్తరణ తర్వాత రూ.15 వేల కోట్లు దాటే అవకాశాలున్నా యి. విలీనం జరిగితే ప్రభుత్వం ముందుకు వచ్చే అత్యంత క్లిష్టమైన సమస్య సిబ్బంది కొరత. ప్రస్తుతం 650 చ.కి.మీ పరిధిలో ఉన్న జీహెచ్ఎంసీనే సిబ్బంది కొరతతో అల్లాడుతోందిపారిశుధ్య కార్మికులు, దోమల నివారణ, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాల్లో వేలాది పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న సిబ్బందితోనే చెత్త సేకరణ, రోడ్ల నిర్వహణ కష్టంగా ఉంది. ఇప్పుడు అదనంగా 1400 చ.కి.మీ విస్తీర్ణం వచ్చి చేరితే.. ఈ సమస్యలను ఎలా పర్యవేక్షిస్తారనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. కొత్తగా వేలసంఖ్యలో ఉద్యోగులను నియమించే ఆర్థిక స్తోమత ప్రభుత్వానికి ఉందా అన్నది ప్రశ్నార్థకమే. సిబ్బందిని కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించినా, వారి జీతభత్యాలు తడిసి మోపెడవుతాయి.సిబ్బందిని పెంచకుండా విలీనం చేస్తే.. అటు నగరంలో నూ, ఇటు శివార్లలోనూ సేవలు పడకేసే ప్రమాదం ఉంది. శివారు ప్రాంతాల్లో ఇంకా చాలా చోట్ల అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ లేదు. సెప్టిక్ ట్యాంకులపైనే ఆధారపడుతున్నారు. జీహెచ్ఎంసీలో కలిపాక వాటన్నిం టికీ డ్రైనేజీ కనెక్షన్ ఇవ్వాలంటే వేల కోట్లు ఖర్చవుతుంది. అలాగే మంచినీటి సరఫరా కోసం జలమండలి తన నెట్‌వర్క్‌ను భారీగా విస్తరించాలి. ప్రస్తుతం ఉన్న పైప్‌లైన్లు శివా రు కాలనీల దాహార్తిని తీర్చలేకపోతున్నాయి.ప్రభుత్వం ప్రస్తుతం పన్నులు పెంచబోమని చెబుతున్నప్పటికీ.. ఏకీకృత పాలన వచ్చాక పన్నుల ఏకీకరణ తప్పనిసరి అవుతుం ది. ప్రస్తుతం చిన్న మున్సిపాలిటీల్లో ఆస్తి పన్ను తక్కువగా ఉంది. జీహెచ్ఎంసీలో విలీనమైతే.. నగరంతో సమానంగా కాకపోయినా, ప్రస్తుతం ఉన్నదాని కంటే కచ్చితంగా పన్నులు పెరుగుతాయి. చెత్త సేకరణ ఛార్జీ లు, నీటి బిల్లులు, నాలా పన్ను వంటివి అదనపు భారం కావచ్చు. ఇది మధ్యతరగతి ప్రజ లకు ఆందోళన కలిగించే అంశం. 2007లో అప్పటి ప్రభుత్వం 12 మున్సిపాలిటీలను కలిపి జీహెచ్ఎంసీని ఏర్పాటు చేసింది.అల్వాల్, ఉప్పల్, కాప్రా, మల్కాజ్‌గిరి, ఎల్బీనగర్, రాజేంద్రనగర్ వంటి ప్రాంతాలు నగ రంలో కలిశాయి. విలీనమై 17 ఏళ్లు గడిచినా .. మల్కాజ్‌గిరి, ఉప్పల్, కాప్రా వంటి ప్రాం తాల్లో నేటికీ సరైన డ్రైనేజీ వ్యవస్థ లేదు. చిన్నపాటి వర్షానికే రోడ్లు మునిగిపోతున్నాయి. అంటే, కేవలం విలీనం చేసినంత మాత్రాన అభివృద్ధి జరగదని తేటతెల్లమైంది. సరైన ప్రణాళిక, సరిపడా నిధులు లేకుండా విలీనం చేస్తే.. పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్లు అవుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పాత అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుని, ఈసారి పక్కా ప్రణాళికతో వెళ్తేనే ఫలితం ఉంటుందని వారు చెబుతున్నారు.విలీన నిర్ణయం రియల్ ఎస్టేట్ రంగానికి మాత్రం పెద్ద వరంగా మారనుంది. జీహెచ్ఎంసీ లిమిట్స్ అనే ట్యాగ్ పడితే చాలు.. భూముల రేట్లు అమాంతం పెరుగుతాయి. పెద్దఎత్తున వెంచర్లు, హైరైజ్ అపార్ట్‌మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీలు వస్తాయి. బిల్డింగ్ పర్మిషన్లు సులభతరం అయితే ద్వారా నిర్మాణ రంగం ఊపందుకుంటుంది. రిజిస్ట్రేషన్లు, బిల్డింగ్ పర్మిషన్ల ద్వారా ఖజానాకు భారీగా ఆదాయం సమకూరుతుందిఅయితే, ఓఆర్ఆర్ లోపల ఇంకా వందలాది గ్రామాలు, వ్యవసాయ భూములు ఉన్నాయి. విలీనంతో ఈ ప్రాంతాల్లో పట్టణీకరణ వేగవంత మై.. గ్రామీణ సంస్కృతి, వ్యవసాయం పూ ర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురై కాంక్రీట్ జంగిల్స్‌గా మారే ముప్పు లేకపోలేదు. హై డ్రా వంటి సంస్థలు ఉన్నా.. రియల్ మాఫియాను అడ్డుకోవడం సవాలే.జీహెచ్ఎంసీ విస్తరణ అనేది కాలగమనంలో జరగాల్సిన పరిణామమే. అంతర్జాతీయ నగరంగా ఎదగాలంటే ఇది అవసరం. కానీ, ఇది కేవలం సరిహద్దులు మార్చే ప్రక్రియగా మిగిలిపోకూడదు. సామాన్యుడికి మెరుగైన జీవన ప్రమాణాలు, నాణ్యమైన రోడ్లు, స్వచ్ఛమైన నీరు, కాలుష్యరహిత వా తావరణం అందించినప్పుడే ఈ మెగా సిటీ కల సాకారం అవుతుంది. లేదంటే, సమస్య ల చదరంగంలో హైదరాబాద్ మరో క్లిష్టమైన పరిస్థితిలో బందీ అవుతుంది. బ్రాండ్ హైదరాబాద్ ఇమేజ్ పెంచే క్రమంలో.. బస్తీవాసుల బతుకులు చిత్రవధ కాకుండా చూ డాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉంది. విలీనమవుతున్న 27 మున్సిపాలిటీల్లో ఆర్థికంగా భారీ వ్యత్యాసాలు ఉన్నాయి. మున్సిపాలిటీలుగా మణికొండ, నార్సింగి, కొం పల్లి, బండ్లగూడ జాగీర్, తెల్లాపూర్ వంటివి రియల్ ఎస్టేట్ బూమ్‌తో కాసుల వర్షం కురిపిస్తున్నాయి. అక్కడ మౌలిక వసతులు కొం త మెరుగ్గా ఉన్నాయి. పూర్ మున్సిపాలిటీలుగా జవహర్‌నగర్, దమ్మాయిగూడ, నాగా రం, తుక్కుగూడ, జల్‌పల్లి వంటి మున్సిపాలిటీలు ఆదాయం లేక, కనీస రోడ్లు, డ్రైనేజీ లేక సతమతమవుతున్నాయిఅయితే ధనవంతులైన మున్సిపాలిటీల నుంచి వచ్చే మి గులు ఆదాయాన్ని, పేద మున్సిపాలిటీల అభివృద్ధికి మళ్లించే అవకాశం ఉంది. దీనివల్ల సమతూకం వస్తుందని ప్రభుత్వం భావి స్తోంది. మణికొండ, నార్సింగి వాసులు తమ పన్నుల డబ్బు తమ ప్రాంత అభివృద్ధికి కాకుండా వేరే చోటికి మళ్లిస్తారేమోనని ఆందోళన చెందుతున్నారు. ఇది భవిష్యత్తులో స్థానికంగా అసంతృప్తికి దారితీయవచ్చు. భవిష్యత్ పరిపాలన ఎలా ఉండాలి?.. విలీనం విజయవంతం కావాలంటే ప్రభు త్వం ఈ కింది చర్యలు తప్పక తీసుకోవాలని పట్టణ ప్రణాళిక నిపుణులు సూచిస్తున్నారు. మొత్తం నగరాన్ని ఒకే కమిషనర్ పాలించడం అసాధ్యం. ప్రస్తుతం ఉన్న 6 జోన్లను 10- నుంచి 12 జోన్లకు పెంచాలి. జోనల్ కమిషనర్లకు పూర్తి ఆర్థిక, పరిపాలన అధికారాలు ఇవ్వాలి. చిన్న చిన్న సమస్యలకు హెడ్ ఆఫీస్ చుట్టూ తిరిగే పరిస్థితి రాకూడదు.విలీన ప్రాంతాల అభివృద్ధికి వచ్చే ఐదేళ్ల పాటు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి. కేవలం అక్కడి పన్నుల ఆదాయంపైనే ఆధారపడకుండా.. ప్రభుత్వం గ్రాంట్ల రూపంలో నిధులు ఇవ్వాలి.యుద్ధ ప్రాతిపదికన ఖాళీలను భర్తీ చేయాలి. ప్రతి 500 ఇళ్లకు ఒక పారిశుధ్య కార్మికుడు ఉండేలా చూడాలి. ఓఆర్ఆర్ చుట్టూ ఉన్న గ్రోత్ కారిడార్లలో ప్రజా రవాణాను మెట్రో, బస్సులు విస్తరించాలి. లేదంటే ట్రాఫిక్ సమస్యలు నరకప్రాయంగా మారుతాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ఈ భారీ నిర్ణయం వెనుక ప్రధానంగా మూడు బలమైన కారణాలు కనిపిస్తున్నాయి. సమగ్ర అభివృద్ధి ప్రస్తుతం కోర్ సిటీ పాత ఎంసీహెచ్ ఒకలా, విలీన ప్రాంతాలు మరోలా, శివారు మున్సిపాలిటీలు ఇంకోలా అభివృద్ధి చెందుతున్నాయిఒక రోడ్డు వేయాలన్నా, డ్రైనేజీ పైప్‌లైన్ వేయాలన్నా.. ఒక మున్సిపాలిటీ దాటగానే మరో మున్సిపాలిటీ అనుమతులు, నిధుల కొరత అడ్డంకిగా మారుతోంది. ఓఆర్ఆర్ వరకు ఉన్న ప్రాంతాన్ని ఒకే పాలనా గొడుగు కిందకు తీసుకురావడం ద్వారా మాస్టర్ ప్లాన్‌ను ఏకతాటిపై అమలు చేయవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్‌ను మెగా సిటీగా ప్రాజెక్ట్ చేయాలంటే జనాభా, విస్తీర్ణం కీలకం2 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం, సుమారు 2 కోట్ల జనాభాతో కూడిన నగరం ఏర్పడితే.. ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్ , జైకా వంటి అంతర్జాతీయ సంస్థల నుంచి భారీ నిధులు, రుణాలు పొందడం సులభమవుతుంది. రాజకీయంగా చూస్తే.. శివారు ప్రాంతాల్లో ఉన్న వివిధ సమీకరణాలను ఒకే గొడుగు కిందకు తేవడం ద్వారా పాలనపై పట్టు సాధించవచ్చని, తద్వారా నియోజకవర్గాల పునర్విభజన లేదా వార్డుల పెంపు ద్వారా రాజకీయ ప్రయోజనాలు పొందవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.విలీన నిర్ణయం వెలువడగానే అధికారులు తెర వెనుక భారీ కసరత్తు ప్రారంభించారు. జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు గత కొన్ని రోజులుగా వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. వారు ప్రధానంగా దృష్టి పెట్టిన అంశాలు ప్రస్తుతం జీహెచ్ఎంసీ పరిధిలో 150 వార్డులు ఉన్నాయి. జనాభా ప్రాతిపదికన చూస్తే.. కొన్ని వార్డుల్లో లక్షల్లో జనం ఉంటే, మరికొన్నింటిలో వేలల్లోనే ఉన్నారు.ఈ అసమానతలను తొలగించి, కొత్తగా వచ్చే 27 మున్సిపాలిటీలను కలుపుకుని వార్డుల సంఖ్యను 250కు పెంచాలని అధికారులు ప్రణాళిక రచిస్తున్నారు. ప్రస్తుతం ఒక సర్కిల్ రెండు, మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో విస్తరించి ఉంటోంది. దీనివల్ల పాలనాపరమైన ఇబ్బందులు వస్తున్నాయి. దీన్ని సవరించి.. ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి రెండు సర్కిళ్లు ఉండేలా డీలిమిటేషన్ చేస్తున్నారు. ఇప్పటికే కాప్రా, బేగంపేట్ సర్కిళ్లలో ఈ ప్రక్రియ పూర్తయిందని, మిగిలిన 28 సర్కిళ్లలో పనులు జరుగుతున్నాయని సమాచారం.

# గ్రామాల్లో మారుతున్న లెక్కలు



**హైదరాబాద్ :** గ్రామపంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడగానే మండల వ్యాప్తంగా రాజకీయాలు హాట్ హాట్ గా మారాయి. మండలంలో రెండో విడతలో ఎన్నికలు జరగనున్నాయి. అయితే సర్పంచ్, వార్డ్ సభ్యులుగా పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్న ఆశావహులు ఇప్పటికే రంగంలోకి దూకేశారు. గ్రామాలలో ఏ కోణంలో చూసిన రాజకీయ సమావేశాలు, చర్చలు, లెక్కలు, పంచాయతీ ఎన్నికల జోరు స్పష్టంగా కనిపిస్తున్నది.రాబోయే ఎన్నికల్లో అధికార పార్టీ సపోర్టు దక్కించుకోవడం గెలుపునకు కీలకమని భావిస్తున్న ఆశావహులు బడా నాయకుల తలుపులు తడుతున్నారు. ఒక్కో పార్టీలో ఐదునుంచి ఆరుమంది. పోటీ పడుతుండడంతో స్థానిక నాయకులు సుక్క ముక్క ఏర్పాటు చేస్తూ అనుచరులను కాపాడుకునే ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు. ఎవరికి టికెట్ ఇవ్వాలి? ఎలా ఇవ్వాలనే సందిగ్ధంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే ఇద్దరూ పార్టీ క్యాడర్ దెబ్బతినకుండా అభ్యర్థిని ఎంపిక చేసే ప్రయత్నాలు చేస్తున్నారు. అధికార పార్టీ నుండి టిక్కెట్ ఖరారు చేసే ప్రయత్నంలో ఉంది. కానీ పార్టీ కోసం కష్టపడ్డ వారికి టికెట్ అనే సీఎం మాటలే గ్రామాలలో చర్చ నీయంశనీగా మారాయి.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన సాధ్యం కాకపోవడంతో పాత విధానానికే తిరిగింది. దీంతో పలు గ్రామాలలో రిజర్వేషన్లు తారు మారయ్యాయి. సామాజిక కార్యక్రమాల పేరుతో ఇప్పటికే లక్షలు ఖర్చు చేసిన రిజర్వేషన్ మారకపోవడంతో ఆశావహులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రిజర్వేషన్ ఏమవుతుందో అన్న ఉత్కంఠ నెలల పాటు కొనసాగి. చివరకు మారిపోవడంతో చాలామంది తలలు పట్టుకునే పరిస్థితి నెలకొంది.సర్పంచ్ ఓటర్ డ్రాఫ్ట్ సిద్ధం కావడంతో గ్రామాలలో ఎన్నికల చర్చలు భగ్గుమంటున్నాయి. ఎక్కడ ఏ ఫంక్షన్ జరిగిన ఆశావహుల హాజరు తప్పనిసరి. మాట్లాడితే గ్రామాభివృద్ధి, చేతులు కలిపితే మేమున్నాము అన్న సందేశం ఇదే ప్రస్తుతం స్థానిక రాజకీయాల దృశ్యం. ఎవరి బలంఎంత? అనుచరులు ఎంత? గ్రామంలో మద్దతు ఎలా? అన్నదానిపై రోజంతా లెక్కలు వేసుకుంటున్నారుదీర్ఘకాలంగా పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నాయకులు, ఇటీవల అధికార పార్టీలో చేరి శ్రమించిన నాయకులు ఇలా ఈ రెండు వర్గాల మధ్య పోటీ మండలంలో చెలరేగుతుంది. లోకల్ నాయకుల సపోర్ట్ కోసం ఎమ్మెల్యే చుట్టూ తిరుగుతూ ఆశావహులు నిత్యం క్యాంప్ చేస్తున్నారు. ఎమ్మెల్యే ఆశీస్సులు ఉంటే గెలుపు ఖాయం అన్న నమ్మకంతో ప్రతి అభ్యర్థి అండ కోసం పరుగులు పెడుతున్నారు అధికారంలో లేకపోయినా బి ఆర్ ఎస్ పంచాయతీ ఎన్నికల యుద్ధరంగంలోకి దిగింది. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ స్వయంగా గ్రామాలలో పర్యటిస్తూ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. అధికార పార్టీ పథకాల లబ్ధిదారుల ఎంపికలో అసంతృప్తి నెలకొనడంతో కొందరు కార్యకర్తలు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని చర్చ జరుగుతున్నది. ఈ పరిస్థితిని ప్రతిపక్షం క్యాచ్ చేసుకునే అవకాశం కనిపిస్తుంది.ఎమ్మెల్యే ప్రయారిటీ, రిజర్వేషన్ గందరగోళం,ఆశావహుల హడావుడి, గ్రామాలలో రోజురోజుకు పెరుగుతున్న రాజకీయ వేడి, ఇవన్నీ కలగలిపి పంచాయతీ ఎన్నికలు మండలంలో హోరాహోరీగా సాగనున్నాయని సంకేతాలు కనిపిస్తున్నాయి. పార్టీల మధ్య కాదు.. పార్టీ లోపల కూడా నువ్వా.. నేనా? అన్న టఫ్ ఫైట్ తప్పదని రాజకీయ వర్గాల అంచనా వేస్తున్నారు.

## కేసులు పెడితే భయపడేది లేదు

-మొదటిపేజీ తరువాయి

వెల్లడించారు. దేశం కోసం గాంధీ కుటుంబం త్యాగం చేసిందని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. మంగళవారం హైదరాబాద్‌లో టీపీసీసీ కార్యవర్గ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశంలో కోసం గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను ఆయన సోదాహరణంగా వివరించారు.

**ఉస్మానియాను ప్రపంచస్థాయిలో నిలబెడతాం: సీఎం రేవంత్**

డిసెంబర్ 7వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్తామని చెప్పారు. ఈ యూనివర్సిటీ అభివృద్ధికి ఎంత ఖర్చు అయినా నిధులు కేటాయిస్తామన్నారు. ఓయూను ప్రపంచస్థాయిలో నిలబెడతామని ఆయన ప్రకటించారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నామన్నారు. 9వ తేదీన తెలంగాణ - 2047 పాలసీ డాక్యుమెంట్ ఆవిష్కరణ చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి దిగ్గజ నేతల సలహాలు సైతం తీసుకున్నామని పేర్కొన్నారు.

**ఓఆర్ఆర్ బయటకు పరిశ్రమలు..**

కోర్ అర్బన్‌ను క్యూర్ చేయాలని తాము నిర్ణయించామన్నారు. కాలుష్య కారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలిస్తున్నామని స్పష్టం చేశారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, పరిశ్రమల తరలింపు తదితర అంశాలు తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని వివరించారు. కొన్ని పరిశ్రమలు నడిచే పరిస్థితి లేక మూతపడ్డాయన్నారు. మరికొన్ని పరిశ్రమల ఊరు, నగరం నడిబొడ్డున ఉన్నాయని.. ఆయా పరిశ్రమలను తరలిస్తే కొంత భూమి అందుబాటులోకి వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

**బీఆర్ఎస్‌పై ఫైర్..**

అభివృద్ధి, సంక్షేమం దిశగా ముందుకెళ్తున్నామన్నారు. గత పదేళ్లలో తెలంగాణకు ఒక్క ఎయిర్‌పోర్టు కూడా తేలేదంటూ బీఆర్ఎస్ పార్టీపై సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 4 ఎయిర్‌పోర్టులు తెచ్చామని గుర్తు చేశారు. సంక్షోభంలో ఉన్న తెలంగాణను సంక్షేమం దిశగా తీసుకెళ్తున్నామని వివరించారు. 2034 నాటికి తెలంగాణను వన్ ట్రిలియన్ ఎకానమీ రాష్ట్రంగా చేయడమే తమ ముందున్న లక్ష్యమన్నారు. అందరి కృషితో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని పేర్కొన్నారు.

**డీసీసీలకు వార్నింగ్..**

కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. కోటి మంది మహిళలకు చీరలు అందించడమే తమ లక్ష్యమన్నారు. చీరలు అందలేదంటూ ఫిర్యాదులు వస్తే అందుకు డీసీసీలదే బాధ్యత అంటూ సీఎం హెచ్చరించారు. డిసెంబర్ నెలాఖరులోగా మహిళలందరికీ చీరలు అందించాలని డీసీసీలకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## సర్పంచ్‌లు మంచోళ్లు ఉంటేనే గ్రామాలు అభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి

ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత నాది. పాలనకు ఆయువుపట్టయిన శాఖలన్నీ ఖమ్మం జిల్లా మంత్రుల చేతుల్లోనే ఉన్నాయి. రెండేళ్ల క్రితం మీరంతా ఓట్లేసి గెలిపిస్తేనే.. ప్రజలకు మంచి పాలన అందిస్తున్నాం. మంచి ప్రభుత్వం ఉంటేనే ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం, ఉచిత కరెంట్, రేషన్ కార్డులు వస్తాయి. గ్రామాల్లో సర్పంచ్‌లు కూడా మంచోళ్లు ఉండాలి. మంత్రులతో కలిసి పనిచేసే మంచి సర్పంచి మీ ఊళ్లో లేకపోతే.. గ్రామాలు దెబ్బతింటాయి. రాజకీయ కక్షలు మాని పదేళ్లు అండగా నిలబడండి. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెడదాం. సర్పంచ్ ఎన్నికల్లో మంత్రులు, తుమ్మల, భట్టి, పొంగులేటితో కలిసి గ్రామాలను అభివృద్ధి పథం వైపు నడిపించే వారిని ఎన్నుకోండి" అని సీఎం విజ్ఞప్తి చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కేంద్రం ఇప్పటి వరకు ఏ సిటీకి నిధులు ఆపలేదు

-మొదటిపేజీ తరువాయి

స్పందిస్తూ.. నేషనల్ హెరాల్డ్ భూముల లెక్కలు ఎవరికీ తెలియదని, సుప్రీంకోర్టు తీర్పు ద్వారానే ఈ కుంభకోణం వెలుగులోకి వచ్చిందని చెప్పారు. "డిజిటల్ ఇండియాలో అనేక మార్పులు జరుగుతాయి. సంచార్ సాథీ కూడా డిజిటల్ ఇండియాలో భాగమే. ఏ యాప్ తెచ్చినా ప్రజల సంక్షేమం కోసమే. కాంగ్రెస్ భాజపాపై తప్పుడు ప్రచారం చేస్తోంది"అని ఎన్.రామచందర్‌రావు అన్నారు.

## పవన్ వ్యాఖ్యలు.. చంద్రబాబు స్పందించాలి

-మొదటిపేజీ తరువాయి

భావంతో ఉండే రాష్ట్రాలు. తెలంగాణ తుపానులో మునుగుతుంటే మేము ప్రకృతి అనుకున్నాం తప్ప ఏపీని తప్పుపట్టడం లేదు. ఎక్కడో కోనసీమలో కొబ్బరి చెట్లు ఎండిపోతే ఏపీకి ప్రాతినిధ్యం వహిస్తున్న పవన్.. తెలంగాణ వాళ్ల దిష్టి తగిలింది అంటే ఆయన వివేకవంతుడా? లేక అవివేకా? అని ప్రశ్నించారు. ..మిత్రపక్షానికి బాధ్యత వహిస్తున్న తెలంగాణ బీజేపీ నాయకత్వం ఆయన వ్యాఖ్యలపై స్పందించాలని కోరుతున్నాను. దీనిపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించాలి. స్వయంగా బీజేపీ పొత్తు ఉంది కాబట్టి రెండు రాష్ట్రాల మధ్య వైషమ్యాలు కలిగేలా మాటలు మాట్లాడటం దురదృష్టకరం. ఏపీలో తుఫాను వస్తే మా హుస్నాబాద్ మునిగింది.. మేము ఏపీ ప్రజలను తప్పు పట్టడం లేదు. అది ప్రకృతి వైపరీత్యం కింద భావిస్తున్నాం. అక్కడెక్కడో చెట్లు ఎండిపోతే మా దిష్టి తగిలిందని నిందిస్తే ఇది తెలంగాణ ప్రజలకు అవమానకరం. వెంటనే పవన్ తన మాటలు ఉప సంహరించుకోవాలి.. క్షమాపణలు కోరాలి. భవిష్యత్తులో ఇలాంటి వివక్ష పూరిత మాటలు మాట్లాడవద్దు.. విజ్ఞతగా వ్యవహరించాలి. ఉప ముఖ్యమంత్రి బాధ్యతగా మాట్లాడాలి. ఏపీ, తెలంగాణ కలిసి దేశంలో ఉన్నతంగా ఎదగాలి.. ఇలాంటి వ్యాఖ్యలు మాకు రావు.. మీరు మాట్లాడకూడదు అని హితవు పలికారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు అన్నదమ్ముల్లాంటివని, ఇలాంటి వ్యాఖ్యలు ఇరు రాష్ట్రాల ప్రజల మధ్య అగాధాన్ని సృష్టిస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీతో పొత్తులో ఉన్న ప్రభుత్వ ప్రతినిధి ఇలా మాట్లాడటం బాధాకరమని అన్నారు. ఈ వ్యాఖ్యలపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, బీజేపీ నాయకత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. పవన్ కల్యాణ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు.

## తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం..

-మొదటిపేజీ తరువాయి




కంప్యూటర్ పరిజ్ఞాన పరీక్షను తప్పనిసరి చేసింది. ఈ మేరకు ప్రభుత్వం జీఓ నెం. 237ను జారీ చేసింది. ఈ కొత్త నిబంధన ప్రకారం ఉద్యోగులు కంప్యూటర్ పరీక్షలో కచ్చితంగా ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుంది. ఈ జీఓ ప్రకారం నిర్దేశిత కేటగిరీల ఉద్యోగులు కంప్యూటర్ పరీక్ష పాస్ కావడంతో పాటు ఆఫీస్ ఆటోమేషన్ యంత్రాల వినియోగంలో కూడా నైపుణ్యం ప్రదర్శించాలి. జూనియర్ అసిస్టెంట్లు, అసిస్టెంట్ కమ్ టైపిస్టులు, సీనియర్, జూనియర్ స్టెనోగ్రాఫర్లు, యూడీ, ఎల్డీ టైపిస్టులు వంటి క్లరికల్, అడ్మినిస్ట్రేటివ్ సిబ్బందికి ఈ నిబంధన వర్తిస్తుంది. ప్రభుత్వ దైనందిన కార్యకలాపాల్లో డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించడమే దీని ప్రధాన ఉద్దేశం. కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాల్లో చేరిన వారిలో కొందరికి కంప్యూటర్ పరిజ్ఞానం తక్కువగా ఉండవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ పరీక్ష ద్వారా ఉద్యోగులందరూ తమ సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరచుకోవాల్సి ఉంటుంది. ఫైళ్ల నిర్వహణ, డేటా ఎంట్రీ, కమ్యూనికేషన్ వంటి పనులు వేగవంతం కావడానికి ఇది దోహదపడుతుంది. పరీక్షలో ఉత్తీర్ణత సాధించని వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకునే అవకాశం ఉందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. డిజిటల్ పాలనను పటిష్ఠం చేయడంలో భాగంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

# మీర్ పేట్ హెచ్.బికాలనీ డివిజన్,లో ఘనంగా గ్యార్వి షరీఫ్ వేడుకలు





ముఖ్యఅతిథిగా హాజరైన పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్,డిసెంబర్ 02(సూర్యరేఖ)**కాంగ్రెస్ సీనియర్ నాయకులు రహీముద్దిన్ ఆహ్వానం మేరకు గ్యార్వీ షరీఫ్ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్బంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... గ్యార్వి షరీఫ్ ఆధ్యాత్మిక వేడుకలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.భక్తి,ఐక్యత మరియు ఆధ్యాత్మిక ఐక్యతతో నిండిన రోజన్నారు.అందరికీ గ్యార్వి షరీఫ్ ఆశీర్వాదాలు,శాంతి,శ్రేయస్సు మరియు ఆనందం చేకూరాలని ప్రార్థిస్తూ,ఈ కార్యక్రమం ద్వారా సమాజాన్ని ఐక్యపరచి,మత సామరస్యంతో దైవ ప్రార్థనలు చేసి ఆశీర్వాదాలు పొందే భాగ్యం లభిస్తుందని తాను విశ్వాసిస్తానన్నారు. భిన్నత్వంలో ఏకత్వం మన దేశ ఐక్యతను సూచిస్తుందని,కాంగ్రెస్ ఈ ఐక్యతా సిద్ధాంతాన్ని బలంగా విశ్వసిస్తూ పాటిస్తుందన్నారు. మత రాజకీయాలకు దేశంలో ఇక కాలం చెల్లనుందన్నారు.ప్రేమ,సోదరభావంతో మెలగాలాని, అన్ని మతాల సంప్రదాయాలను గౌరవించాలని పేర్కొన్నారు.ఈ సందర్బంగా కాంగ్రెస్ నాయకులు రహీముద్దీన్ మాట్లాడుతూ.. మా ఆహ్వానం మేరకు గ్యార్వి షరీఫ్ వేడుకలో ప్రియతమ నాయకులు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి హాజరు కావడంతో ఈ కార్యక్రమానికి గొప్ప విలువను ప్రోత్సాహాన్నందించిందన్నారు. ఆయన హృదయపూర్వక మాటలు,మార్గదర్శకత్వం అని హాజరైన ప్రతి ఒక్కరినీ ప్రేరేపించాయి మరియు సమాజంలో ఐక్యతా స్ఫూర్తిని బలోపేతం చేశాయన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సీతారాంరెడ్డి,మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జి.విఠల్ నాయక్,జిల్లా ఎఎంసి డైరెక్టర్ పూర్ణయాదవ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీను,అజీజ్ ఎక్బాల్ నెమలి అనిల్, శ్రీకాంత్ రెడ్డి,రాకేష్ యాదవ్,నాగరాజ్ యాదవ్, సతీష్ యాదవ్,సురేష్ గౌడ్,జానీ,బాబు,నరేందర్ ఇతరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికై టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో నేడు మహా ధర్నా




**నాంపల్లి,హైద్రాబాద్,డిసెంబర్ 02 (సూర్యరేఖ)** నాడు కేసీఆర్ ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన పాత్రికేయులు నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కూడా అదే పరిస్థితి ఉందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.విరాహత్ అలీ ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గత 12 ఏళ్లుగా నిర్లక్ష్యానికి నిరాధరణకు గురవుతున్న పాత్రికేయుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 3న మాసాబ్ ట్యాంక్ లోని సమాచార భవన్ వద్ద ఉదయం10 గంటలకు మహాధర్నా ప్రారంభమవుతుందని తెలిపారు.ఈ సందర్బంగా బషీర్ బాగ్ లోని యూనియన్ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విరాహాత్ అలీ మాట్లాడుతూ...గత కేసీఆర్ ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన పాత్రికేయులు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కూడా అదే పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం సమస్యలను పట్టించుకోకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని పోరుబాట పడతామని హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పాత్రికేయుల సంక్షేమం కోసం ఇచ్చిన హామీల అమలు ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని కోరారు.రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి భారీ సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొంటారని చెప్పారు. అక్రెడిటేషన్ పాలసీని వెంటనే ప్రకటించి కొత్త కార్డులు జారీ చేయాలని ఆరోగ్య బీమా పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని,వృత్తి కమిటీలు వెంటనే ఏర్పాటు చేయాలని,సంక్షోభంలో ఉన్న చిన్న,మధ్యతరగతి పత్రికలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి,టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ,రాష్ట్ర కార్యదర్శి వి.యాదగిరి హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ అధ్యక్షుడు శిగ శంకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణలో పొరపాట్లకు తావు లేకుండా చూడాలి





**నారాయణపేట జిల్లాప్రతినిధి,డిసెంబర్02 (సూర్యరేఖ)** నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని,తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తలుతీసు కోవాలని,సాధారణ ఎన్నికల పరిశీ లకురాలు సీతాలక్ష్మి సూచించారు. గ్రామ పంచాయతీ రెండవ విడత ఎన్నికలకు సంబంధించి దామరగిద్ద మండలంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతోంది.ఈ నేపథ్యంలో జిల్లా ఎన్నికల పరిశీలకురాలు మంగళవారం దామరగిద్ద మండలం విఠలాపూర్ గ్రామ పంచాయతీలోని నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు.ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని మొదటి అంకమైన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టాలని అన్నారు. నామినేషన్ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను ఆమె పరిశీలించారు. రెండవ విడత నామినేషన్ల ప్రక్రియ ఆదివారం ప్రారంభమైందని, మూడు రోజుల పాటు నామినేషన్లు స్వీకరిస్తారని తెలిపారు.చివరి రోజున ఎక్కువ మంది నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉన్నందున,అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.చివరి సమయంలో ఏదైనా పొరపాటు జరిగితే నామినేషన్ తిరస్కరణకు గురవుతుందని, అందుకని అభ్యర్థులు ముందు జాగ్రత్త వహించాల న్నారు.ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలని సూచించారు. ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుం దని తెలిపారు.వీరి వెంట స్థానిక అధికారులు వెంకటేష్ డిప్యూటీఎస్ఓ నటరాజ్ తదితరులు ఉన్నారు.

## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**నారాయణపేట జిల్లాప్రతినిధి,డిసెంబర్02 (సూర్యరేఖ)** జిల్లాలో రెండో విడత ఎన్నికలు జరిగే నామినేషన్ కేంద్రాలను మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు.నారాయణపేట మండలం చిన్నజట్రం ధన్వాడ,మరికల్ మండల కేంద్రాల్లోని నామినేషన్ కేంద్రాలను ఆమె పరిశీలించారు. నామినేషన్ల ప్రక్రియను సజావుగా నిర్వహించాలని, అభ్యర్థులు నామినేషన్ ఫారాలు నింపే సమయంలో ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేయాలని కలెక్టర్ సూచించారు.

## చివరి రోజు ప్రశాంతంగా ముగిసిన నామినేషన్ ప్రక్రియ..



**నిజాంపేట,డిసెంబర్02(సూర్యరేఖ)** మండల కేంద్రంలో స్థానిక గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల నామినేషన్లు చివరి రోజు జోరుగా కొనసాగాయి.ఈ నేపథ్యంలో వివిధ గ్రామాల అభ్యర్థులు మొదటి రోజు వేసిన నామినేషన్లతో పాటు చివరి రోజున రెండో సెట్ నామినేషన్ దాఖలు వేశారు.నస్కల్ గ్రామానికి చెందిన మెట్టు లక్ష్మి సిద్ధరాములు,నాతి లక్ష్మాగౌడ్,కల్వకుంటకు చెందిన రంగ రాధాకిషన్,చల్మెడకు చెందిన ఆకుల మహేందర్,తిర్మలేష్,తుమ్మలరమేష్,బొమ్మన మల్లేశం,సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్ వేశారు.

## డాక్టర్ మోహన్ నాయక్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు..



**నిజాంపేట,డిసెంబర్02(సూర్యరేఖ)** మండల పరిధిలోని జడ్ చెరువు తాండగ్రామానికి చెందిన లీలగ్రూప్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ నాయకుడు డాక్టర్ మోహన్ నాయక్ తల్లి విమలాదేవి(80) అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు,డాక్టర్ మోహన్ నాయక్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,అమర సేనరెడ్డి,రమేష్ రెడ్డి,సుప్రభాత్ రావు,నాగరాజు దేవే యాదగిరి రాజునాయక్,బాబునాయక్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి షాక్.. బీఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ అభ్యర్థి




**నిజాంపేట,డిసెంబర్02(సూర్యరేఖ)** మండల కేంద్రానికి వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్ గత 15 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ చురుకైన కార్యకర్తగా పనిచేసిన ఆయన కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలోకి మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి,సమక్షంలో మంగళవారం బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి నిజాంపేట బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత 15 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తూ ఉన్నానని కాంగ్రెస్ నాయకుల కార్యకర్తల మద్దతు లభించకపోవడంతో బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు.బీఆర్ఎస్ నాయకుల సహకారంతో కెసిఆర్ చేసినటువంటి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి సర్పంచి ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలుపొందాన్ని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నాగరాజు,మాజీ సర్పంచ్ బజార్ తిరుమలగౌడ్,మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్,రంజిత్ గౌడ్,సదాశివలింగం,పంపరి నగేష్, ఫాజిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 6న బాలప్రతిభ కళాఉత్సవ్ రాష్ట్రస్థాయి సాంస్కృతిక నృత్య పోటీలు

**మందమర్రి,డిసెంబర్02(సూర్యరేఖ)**టాలెంట్ కల్చరల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో పట్టణంలోని సీఈఆర్ క్లబ్ లో ఈనెల 6న నిర్వహించనున్న బాలప్రతిభ కళాఉత్సవ్-2025 తెలంగాణ రాష్ట్ర స్థాయి సాంస్కృతిక పోటీలను విజయవంతం చేయాలని కార్యక్రమ నిర్వాహకులు సునార్కర్ రాంబాబు కోరారు.ఈ మేరకు కార్యక్రమ పోస్టర్లను పట్టణ ఎస్సై శివనీతి రాజశేఖర్ చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ...విద్యార్థులు చదువుతోపాటు వివిధ కళలలో కూడా ప్రతిభ చూపించి,ఆ రంగంలో గొప్పదనం ఆస్వాదించాలని అన్నారు.కోల్ బెల్ట్ ప్రాంతంలో కళాకారులకు కొదవలేదని,చదువుతోపాటు ఇష్టమైన రంగంలో రాణించాలని అన్నారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకుడు సునార్కర్ రాంబాబు మాట్లాడుతూ... సీనియర్ పాత్రికేయుడు తెలంగాణ ఉద్యమకారుడు ఎండి మునీర్ స్మారకార్థం నిర్వహించనున్న బాల ప్రతిభ కళాఉత్సవ్ రాష్ట్ర స్థాయి సాంస్కృతిక నృత్య పోటీలు ఈనెల 6వ తారీఖు (శనివారం) ఉదయం10 నుండి సాయంత్రం5 గంటల వరకు




స్థానిక సిఈఆర్ క్లబ్ లో నిర్వహించడం జరుగుతుందని,అదే రోజు సాయంత్రం 6 గంటలకు బహుమతి ప్రధానోత్సవం ఉంటుందని తెలిపారు.శాస్త్రీయ,జానపద,సినిమా నృత్య ఫాన్సీ డ్రెస్ షోలకు సంబంధించి ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక ప్రతిభను వెలికితీయడంతో పాటు సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని,కళాకారులు ఈ వేదికను సద్వినియోగం చేసుకోవాలని,పూర్తి వివరాల కోసం 9908967967 నెంబర్ లో




సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టాలెంట్ కల్చరల్ ఆర్ట్స్ సలహాదారులు మడ్డి వేణుగోపాల్ గౌడ్,కార్యక్రమ ఇంచార్జి ముడారపుశేఖర్,ఎండి హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులలో ఆత్మస్థైర్యాన్ని నింపేలా జిల్లా స్థాయి క్రీడా పోటీలు..





జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)పి.చంద్రయ్య

**మంచిర్యాల,డిసెంబర్02(సూర్యరేఖ)** దివ్యాంగులలో ఆత్మస్థైర్యాన్ని నింపేలా జిల్లాస్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య తెలిపారు. మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లా మహిళ,శిశు,దివ్యాంగులు,వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ ల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఆటల పోటీలకు జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్,జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి హనుమంతరెడ్డి,జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్,లతో కలిసి హాజరై జెండా ఊపి పోటీలు ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... దివ్యాంగులకు జిల్లాస్థాయి ఆటల పోటీలు నిర్వహించడం ద్వారా వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగ క్రీడాకారులు పోటీలలో నైపుణ్యం ప్రదర్శించాలని,జిల్లాలోని దివ్యాంగులకు జూనియర్స్ (18 సం.లలోపు బాల బాలికలకు వేరువేరుగా), సీనియర్స్(18 సం.ల నుండి 54 సం.ల వరకు మహిళలు పురుషులకు వేరువేరుగా)వివిధ విభాగాలలో ఆటల పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.జిల్లా స్థాయిలో గెలుపొందిన విజేతలను రాష్ట్రస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. అంధులకు రన్నింగ్ షార్ట్ పుట్,చెస్, బధిరులకు రన్నింగ్,షార్ట్ పుట్ జావెలిన్ త్రో,శారీరక దివ్యాంగులకు షార్ట్ పుట్ జావెలిన్ త్రో, క్యారమ్స్,బుద్ధి మాంద్యం దివ్యాంగులకు



రన్నింగ్, షార్ట్ పుట్ విభాగాలలో పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు దివ్యాంగ క్రీడాకారులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజం మన అందరి బాధ్యత

బీరప్పగారి గాలయ్య

**నాంపల్లి,హైద్రాబాద్,డిసెంబర్02(సూర్యరేఖ)** ప్రభుత్వం నిషేధిత ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించాలని తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మెనేజ్మెంట్ అసోసియెషన్ (ట్రస్మా)రాష్ట్ర ప్రతినిధి విఘ్నేశ్వర ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బీరప్పగారి గాలయ్య విద్యార్థులను కోరారు. డిసెంబర్ 2, కాలుష్య నివారణ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో బీరప్పగారి గాలయ్య సూర్యరేఖ ప్రతినిధితో మాట్లాడుతూ. నిషేధిత ప్లాస్టిక్ ఆరోగ్యానికి హాని కలిగిస్తుందన్నారు.ముఖ్యంగా కిరాణా కూరగాయలు పండ్లు,పాలు తదితర వ్యాపారులు నిషేధిత ప్లాస్టిక్ బ్యాగులను వాడటం వల్ల మానవాళి అనేక వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**-ప్లాస్టిక్ కాలుష్య సమస్యలు వివరిస్తూ..**

ప్లాస్టిక్ కాలుష్యం మన పర్యావరణానికి,మన వన్యప్రాణులకు మన ఆరోగ్యానికి కూడా గణనీయమైన ముప్పును కలిగిస్తుందన్నారు. మైక్రోప్లాస్టిక్లు కణాలను గణనీయంగా దెబ్బతీస్తాయని క్యాన్సర్లు,ఊపిరితిత్తుల వ్యాధులు మరియు పుట్టుకతో వచ్చే లోపాలకు దారితీస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయన్నారు. ప్లాస్టిక్లలో ఉండే విషపూరిత రసాయన సంకలనాలు హార్మోన్ కార్యకలాపాలను మార్చగలవని,ప్లాస్టిక్ ఫుడ్ ప్యాకేజింగ్లో థాలేట్స్ బిపిఎ వంటి విషపూరిత రసాయనాలు ఉంటాయని వివరిస్తూ ప్లాస్టిక్ రహిత సమాజం మన అందరి బాధ్యత అని బీరప్పగారి గాలయ్య అన్నారు.



## ధర్మారావుపేటలో 25 సంవత్సరాల తర్వాత ఏకగ్రీవ ఎన్నికలు..



**బెల్లంపల్లి,డిసెంబర్02(సూర్యరేఖ)** బెల్లంపల్లి నియోజకవర్గంలోని కాసిపేట మండలం ధర్మారావుపేట గ్రామంలో 25 సంవత్సరాల తర్వాత సర్పంచ్,రెండు వార్డుల్లో ఏకగ్రీవ ఎన్నికలు జరిగాయి.మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు స్వగ్రామంలో ఆయన వర్గానికి చెందిన జుగునాక రాధమనోజ్ సర్పంచ్గా,వార్డు సభ్యులుగా పార్వతి పద్మపెద్దిరాజు,ఆజ్మీర శ్రీవల్లి ఒక్కో నామినేషన్ మాత్రమే వేయడంతో ఏకగ్రీవంగా ప్రకటించారు.ఈ ఏకగ్రీవానికి కృషి చేసిన ఓరియంట్ సిమెంట్ కంపెనీ కార్మిక సంఘం అధ్యక్షుడు కొక్కిరాల సత్యపాల్ రావుకు గెలిచిన అభ్యర్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల పేరిట అక్రమ ఇసుక రవాణా.?



**కొల్చారం,డిసెంబర్02(సూర్యరేఖ)**ఇందిరమ్మ ఇళ్ల పేరిట అక్రమ ఇసుక దందా జోరుగా సాగుతుంది.ఒక్క ట్రాక్టర్ తో అనుమతి తీసుకొని ఇస్తానుసారంగా అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి మంజీరా నది నుండి అక్రమ ఇసుక దందా జోరుగా సాగుతుందని స్థానికులు మండిపడుతున్నారు.ప్రభుత్వం నుండి ఇందిరమ్మ ఇళ్ల పేరిట ఒక ట్రాక్టర్ కు అనుమతి తీసుకొని5,6 ట్రాక్టర్లు అదనంగా ఏర్పాటు చేసుకొని ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు.అధికారులు అక్రమ ఇసుక రవాణా దందాపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## భారీ ఎత్తున నామినేషన్ వేయడానికి వచ్చిన సుతార్ పల్లి సర్పంచ్ అభ్యర్థి..

**సర్పంచ్ అభ్యర్థి సునీల్ కు మద్దతుగా వందలాదిగా తరలివచ్చిన గ్రామస్తులు..**

**విజయం తథ్యంగా కనిపిస్తున్న జనాల ఉత్సాహం..**



**రామాయంపేట,డిసెంబర్02(సూర్యరేఖ)**రామయంపేట మండలం సుతార్ పల్లి సర్పంచ్ అభ్యర్థి సునీల్ మంగళవారం నామినేషన్ వేయడానికి స్థానిక మండల పరిషత్ కార్యాలయానికి రావడం జరిగింది.నామినేషన్ కు వస్తున్న సునీల్ వెంట మహిళలు యువకులు పెద్ద ఎత్తున ర్యాలీగా తరలి రావడం జరిగింది.ర్యాలీకి వచ్చిన గ్రామస్తుల ఉత్సాహం చూస్తుంటే సునీల్ గెలుపు తథ్యంగా కనిపిస్తుంది.సునీల్ గ్రామంలో అందరితో కలుపుగోలుగా ఉంటూ అందరి మన్ననలు పొందిన వ్యక్తిగా గ్రామస్తులు తెలుపుతున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్.కే. హైమద్.ఉమామహేష్. అస్నుద్దిన్,తదితర నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధే ఏకైక లక్ష్యం

**సర్పంచ్ అభ్యర్థి తాటిపల్లి రత్నం**



**కోహిర్,డిసెంబర్02(సూర్యరేఖ)** : సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థి తాటిపల్లి రత్నంను బలపరిచారు.ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి తాటిపల్లి రత్నం మాట్లాడుతూ..గ్రామ అభివృద్ధే తన ఏకైక లక్ష్యమని చెప్పారు.గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని అన్నారు.మౌలిక వసతుల మెరుగులు పాథ్‌లైటింగ్,శుద్ధి నీటి సరఫరా రోడ్ల అభివృద్ధి,వ్యవసాయానికి మద్దతు మహిళల సాధికారత,ప్రతి రంగంలో సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అదేవిధంగా యువత గ్రామ అభివృద్ధిలో చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.గ్రామ ప్రజల నమ్మకానికి తగిన విధంగా సేవలు అందిస్తూ వెంకటాపూర్ ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు.

# మున్సిపాలిటీ కార్మికులు వేతనాల కొరకు నిరవధిక సమ్మె నోటీస్







**ఖమ్మం,డిసెంబర్02(సూర్యరేఖ)** కల్లూరు మున్సిపాలిటీ కార్మికులు వేతనాలు కొరకు సమ్మె నోటీసులు మున్సిపాలిటీ కమిషనర్ కు మంగళ వారం అందించారు. గత ఆరు నెలలుగా మున్సి పాలిటీ నూతనంగా ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు ఆరు నెలలు పూర్తయిన కూడా వేతనాలు అందకపోవటంతో సమ్మె నోటీసును మున్సిపాలిటీ కార్యాలయంలో మేనేజర్ నాగేశ్వరరావుకు కార్మికులు అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు మాట్లాడుతూ...మున్సిపాలిటీ కార్మికులకు గత ఆరు నెలలుగా పెండింగ్ 79లక్షలు ఉండగా ఒక్కొక్కరికి 87000 రావాల్సి ఉందని కార్మికులు వేతనాలు రానందున అప్పుల పాలై కుటుంబాలు భారంగా మారాయని,గతంలో జిల్లా కలెక్టర్,సబ్ కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ద్వారా తెలియపరచిన కూడా స్పందన లేకపోవడంతో మంగళవారం నిరవధిక సమ్మెకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలిపారు.సుమారుగా 100 మంది కార్మికులు గత ఆరు నెలలుగా పస్తులు ఉంటూ కుటుంబం గడవక అప్పుల పాలై ఇబ్బందులు పడుతున్నారని 18వ తేదీ నుండి విధులు పూర్తిగా బహిష్కరిస్తూ సమ్మెకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు.గత్యంతరం లేక నిరవధిక సమ్మెలోకి వెళ్ళటం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో దామాల దయాకర్ రావు,జిల్లా నాయకులు మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఊడల కృష్ణమూర్తి కార్యదర్శి వజీర్మియా ప్రకాష్,చింత పంటి శ్రీను,సుధాకర్, ప్రవీణ్ నరసింహారావు యశోద, సీతమ్మ చింతపల్లి శీను బాబుగౌడ్ మణిరాజు,చార్లెస్ చిన్నలతోపాటు తదితరులు కార్మికులు పాల్గొన్నారు.

# నకిలీ నోట్ల ముఠాపై పోలీసులు పీడీ యాక్ట్ కేసు నమోదు



**కామారెడ్డి,డిసెంబర్ 02(సూర్యరేఖ)**అంతరాష్ట్ర నకిలీ నోట్ల ముఠాపై పోలీసులు పీడీ యాక్ట్ కేసు నమోదు చేస్తూ వారి గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తున్నారు.ఇప్పటికే ముగ్గురిపై పిడిఏఫ్ నమోదు చేసిన పోలీసులు మంగళవారం ముఠాలోని మరో ఇద్దరు సభ్యులపై పిడి రియాక్టివ్ నమోదు చేసినట్లు ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని వైన్స్ షాప్ లో రెండు నకిలీ 5నోట్లు వినియోగించిన కేసులో దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు తెలంగాణతో పాటు పశ్చిమబెంగాల్ బీహార్ ఉత్తరప్రదేశ్ మహారాష్ట్ర రాష్ట్రాల్లో ప్రత్యేక ఆపరేషన్లో నిర్వహించి మొత్తం11మంది నిందితులను అరెస్టు చేశారు. ఇప్పటికే మధ్యప్రదేశ్ కు చెందిన ప్రధాన నిందితుడు లఖాన్ కుమార్ దువ్వే,యుపికి చెందిన సత్యదేవ్ యాదవ్,పశ్చిమ బెంగాల్ కు చెందిన వారిపై పోలీసులు పీడీ యాక్ట్ అమలు చేశారు.తాజాగా ఉత్తర్ ప్రదేశ్ కు చెందిన దివాకర్ చౌదరి అలియాస్ బ్రిడ్జేష్ కుమార్ గుప్తా,పశ్చిమ బెంగాల్ కు చెందిన హరినారాయణ భగవత్ అలియాస్ సంజీయాలపై మంగళవారం పీడీ యాక్ట్ కేసు నమోదు చేశారు. నిందితులు ప్రస్తుతం నిజామాబాద్ సెంట్రల్ జైల్లో నిర్బంధంలో ఉండగా కామారెడ్డి కలెక్టర్ జారీ చేసిన పీడీ యాక్ట్ ఉత్తర్వులను కామారెడ్డి టౌన్ సిఐ నరహరి హెడ్ కానిస్టేబుల్ వివెల్ నర్సింలు జైలులో ఉన్న నిందితులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. నకిలీ కరెన్సీ చలామణి ద్వారా ప్రజల్లో భయం,ఆర్థిక అస్థిరత సృష్టించే వారిని అరికట్టడంలో పీడీ యాక్ట్ కీలకమైన చట్టమని ఆయన అన్నారు.ఈ ఉత్తర్వుల ప్రకారం నిందితులు ఒక ఏడాది వరకు బేల్ లేకుండా జైల్లోనే నిర్బంధంలో ఉండనున్నారని తెలిపారు నకిలీ కరెన్సీ నేరాలను పూర్తిస్థాయిలో నిర్మూలిం చేందుకు జిల్లా పోలీసులు ఉక్కు పాదంతో వ్యవహరిస్తున్నారని,ఇటువంటి తీవ్రమైన ఆర్థిక నేరాలపై ఎటువంటి సడలింపు ఉండదని ఆయన తెలిపారు నకిలీ నోట్ల ముఠాలు అమాయక ప్రజలను మోసం చేయడంతో పాటు దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బ తీయగలరని,ఇలాంటి నేరగాళ్లపై కామారెడ్డి పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటూనే ఉంటారని ఎస్పీ తెలిపారు

# బెల్లంపల్లి బాలికలకు షీటీం అవగాహన కార్యక్రమం




**బెల్లంపల్లి,డిసెంబర్02(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా షీటీం ఆధ్వర్యంలో బెల్లంపల్లి ప్రభుత్వ కళాశాల బాలికల వసతి గృహంలో మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.రామగుండం కమిషనరేట్ పరిధిలో మహిళలు,చిన్నారుల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ హైమ విద్యార్థులకు పోక్సో చట్టం ఆకతాయిల వేధింపులు,మంచి చెడు స్పర్శ, మానవ అక్రమ రవాణా,రహదారి నియమాలు, టీసేఫ్ యాప్,షీటీం సేవలపై వివరణాత్మకంగా వివరించారు. చిన్నారులపై వేధింపులకు కఠిన శిక్షలు ఉంటాయని,ఎలాంటి వేధింపులు జరిగినా భయపడకుండా వెంటనే డయల్ 100కు లేదా షీటీమ్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఉప కలెక్టర్ మనోజ్ విద్యార్థులు క్రమశిక్షణగా చదివి తమ లక్ష్యాలను చేరుకోవాలని ప్రోత్సహించారు. కార్యక్రమంలో అధికారులు దుర్గాప్రసాద్,ధర్మానంద్ గౌడ్,ప్రశాంత్,షీటీమ్ సిబ్బంది జ్యోతి,శ్రవణ్,వసతి గృహ అధికారులు విజయలక్ష్మి,సుజాత,నిక్కత్ విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ పురస్కార్ అవార్డు పొందిన చెన్నూర్ ప్రాథమిక పాఠశాల



**ఖమ్మం,డిసెంబర్02(సూర్య రేఖ) :** కల్లూరు మండలం చెన్నూరు ప్రాథమిక పాఠశాలకు మరొక అరుదైన గౌరవం దక్కింది.జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించే (స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయం రేటింగ్) సర్వేలో 5 స్టార్ రేటింగ్ సాధించి జిల్లా స్థాయిలో అవార్డు పొంది రాష్ట్ర స్థాయి రేటింగ్ కు అర్హత పొందింది.ఈ మేరకు ఖమ్మం కలెక్టరేట్లో జరిగిన అవార్డు ప్రధాన కార్యక్రమంలో సర్టిఫికెట్ ను ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ద్వారా ఉపాధ్యాయుడు దంతాల సుధాకర్ అందుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మందడపు రమాదేవి ఉపాధ్యాయులు జి.సీతారాం డి.సుధాకర్ లను అభినందించారు.రాష్ట్రస్థాయి పురస్కారాన్ని కూడా పొందాలని ఆ విధంగా కృషి చేయాలని కోరారు. పాఠశాలలో త్రాగునీరు టాయిలెట్స్ నిర్వహణ,చేతుల శుభ్రత,ప్రవర్తన మార్పులు విద్యార్థులు నడవడిక,మిషన్ లైఫ్ కార్యక్రమాలను ఈ ఆరు అంశాలపై 60 ప్రశ్నల ద్వారా సర్వే నిర్వహించి రేటింగ్ ఇచ్చి పాఠశాలలను ఎంపిక చేశారు.ఈ ఎంపికలో ప్రాథమిక పాఠశాల చెన్నూరు 5 స్టార్ రేటింగ్ తో 95.83 మార్కులు సాధించి జిల్లా స్థాయి అవార్డు పొంది రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపిక కాబడింది.

## పోస్టల్ బ్యాలెట్ పై శిక్షణ..




**నారాయణపేట జిల్లాప్రతినిధి, డిసెంబర్02 (సూర్యరేఖ)** పోస్టల్ బ్యాలెట్ శిక్షణను అధికా రులు వినియో గించుకుని పోస్టల్ బ్యాలెట్‌లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీసీహాల్ లో పోస్టల్ బ్యాలెట్ పై శిక్షణ నిర్వహించారు.స్థానిక సంస్థల ఎన్నికలలో అధికారుల పోస్టల్ బ్యాలెట్ వినియోగం,లెక్కింపు తదితర అంశాలపై కలెక్టర్ పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్,ట్రైనీ కలెక్టర్ ప్రణయ్‌కుమార్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం చేసిన పుట్టి సందీప్..



**రామయంపేట,డిసెంబర్02(సూర్యరేఖ)** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డుకు చెందిన యువకుడు గత కొద్ది రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ గత నెల నవంబర్ 25న మంగళవారం తెల్లవారుజామున దేవనపల్లి సురేష్(40)అకాల మరణం చెందారు.ఈ విషయం తెలుసుకున్న కాలనీ వాసులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.ఈ యొక్క సమాచారాన్ని తెలుసుకున్న కాలనీ వాసులైనటువంటి ప్రముఖ సంఘ సేవకుడు పుట్టి సందీప్ వారి కుటుంబానికి తనవంతుగా దశదిన కర్మకు రూ.5వేలు ఆర్థికసాయాన్ని అందించడం జరిగింది.రాబోయే రోజుల్లో కూడా కీర్తిశేషులు సురేష్ కుటుంబానికి తాను అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.ఈ ఆర్థికసాయాన్ని కాలనీ యువకుల ద్వారా అందించారు.ఈ కార్యక్రమంలో దువ్వెనపల్లి సందీప్ తమ్మల నరేష్ తమల నాగరాజు కస్తూరి నితిన్ తదితర యువకులు పాల్గొన్నారు.

## నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి..

**నేటి నుండి నామినేషన్ల స్వీకరణ**
**ఎంపీడీవో ఎన్.రాజేశ్వర్**

**మందమర్రి,డిసెంబర్02(సూర్యరేఖ)** రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్ ను అనుసరిస్తూ మందమర్రి మండలంలో మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయనున్న సర్పంచ్,వార్డు సభ్యుల స్థానాలకు బుధవారం అభ్యర్థుల నుండి సేకరించనున్న నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్.రాజేశ్వర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండల వ్యాప్తంగా 10 గ్రామ పంచాయతీలు ఉండగా 3 క్లస్టర్లు ఏర్పాటు చేసి 3 నుండి 5వ తారీఖు వరకు ఉదయం10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు క్లస్టర్ కేంద్రాల్లోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో నామినేషన్లు స్వీకరించనున్నామని తెలిపారు.అందుగులపేట, పులిమడుగు,బొక్కలగుట్ట స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు అందుగులపేట క్లస్టర్ లో నామినేషన్ దాఖలు చేయాలని,అలాగే సారంగపల్లి,శంకర్ పల్లి, చిర్రకుంట స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు సారంగపల్లి క్లస్టర్ లో దాఖలు చేయాలని,పొన్నారం, వెంకటాపూర్,ఆదిల్ పేట్,మామిడిగట్టు స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు పొన్నారం క్లస్టర్ లో నామినేషన్లు దాఖలు చేయాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరిస్తూ ఎలాంటి పొరబాట్లు లేకుండా ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఎంపీడీవో తెలిపారు.

## చివరి రోజు 368 మంది సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్..



**నిజాంపేట,డిసెంబర్02 (సూర్యరేఖ)** మండల కేంద్రంలో స్థానిక గ్రామ పంచాయతీ సర్పంచ్ నామినేషన్ ప్రక్రియలో భాగంగా చివరి రోజు వార్డు సభ్యులకు సంబంధించి రెండు రోజుల నుండి 215 మంది నామినేషన్ వేయగా చివరి రోజు నాటికి 368 మంది నామినేషన్ దాఖలు వేశారు.అలాగే 50 మంది సర్పంచు అభ్యర్థులు నామినేషన్ వేయగా చివరి రోజు 102 దరఖాస్తులు వచ్చాయని స్థానిక ఎంపీడీవో రాజిరెడ్డి తెలిపారు.దీనిలో మూడు గ్రామపంచాయతీలు నగరం,నందగోకుల్, చౌకత్ పల్లి, గ్రామాలలో ఎవరు నామినేషన్ వేయకపోవడంతో ఒకరే ఏకగ్రీవంగా అయినట్లు విశ్వసనీయ సమాచారం..

# ప్రజల బాగుకోరి జీహెచ్‌ఎంసీ విలీనాన్ని నిలిపివేయాలి

**మణికొండ భారత రాష్ట్ర సమితి ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు**






**మణికొండ,డిసెంబర్02(సూర్యరేఖ)** గ్రేటర్ హైదరాబాద్ లో విలీన ప్రక్రియను ఆపి స్థానిక సంస్థలకే అధికారాలను కొనసాగించాలని మణికొండ భారత రాష్ట్ర సమితి ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు అన్నారు.చిన్న కుటుంబం చింతలు లేని కుటుంబం అనే నానుడి ప్రకారం స్థానిక సంస్థలకు అధికారాల వికేంద్రీకరణ చేయడం ద్వారా ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని అన్నారు.భారతదేశ మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ స్థానిక సంస్థలకు అధికార వికేంద్రీకరణ కోరకు 73,74 వ రాజ్యాంగ సవరణ తీసుకురావడం జరిగిందని గుర్తు చేశారు.ఈ మేరకు అందె లక్ష్మణ్ రావు మాట్లాడుతూ...ఇలాంటి చర్యలతో రాజీవ్‌గాంధీ ఆత్మఘోష పడే విధంగా ఆరాజ్యాంగ సవరణకు విరుద్ధంగా హైదరాబాద్ ఔటర్ రింగు రోడ్డు ఇరుపక్కల గల ప్రజల నుండి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టకుండా,ప్రజల మనోభావాలకు విలువలు ఇవ్వకుండా,20 మున్సిపాలిటీలను 7మున్సిపల్ కార్పొరేషన్ లను మెగా సిటి పేరున విలీన ప్రక్రియ తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర మంత్రి మండలి రాజ్యాంగ సవరణలను,విస్తృత సంప్రదింపులు ఏమి చేయకపోవడం ఏంటని ప్రశ్నించారు.హైదరాబాద్ మెగా సిటి ఏకగ్రీవ తీర్మానం తీసుకురావడాన్ని ఆయన తప్పుబట్టారు. వాస్తవానికి రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ, సోనియా గాంధీలు ఎల్లప్పుడూ ప్రశ్నిస్తున్న ప్రజాస్వామ్య స్ఫూర్తికి ఈ తీర్మానం పూర్తి విరుద్ధమని అభిప్రాయం వ్యక్తం చేశారు.గాంధీ కుటుంబ విధేయులుగా గాంధీ గాంధీ గాంధీ అని రాత్రింబవళ్ళు నామస్మరణ జపించే కాంగ్రెస్ నాయకులు,ఈ ప్రక్రియ తలపెట్టడం చాలా దురదృష్టకరయని,అందుకు గాను సమర్ధించిన మహానీయుడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని నిప్పులు చెరిగారు. ప్రజల బాగోగులు కోరుతూ చేపట్టవలసిన కార్యక్రమాలను అన్నింటిని తుంగలో త్రొక్కి, నిర్ధాక్షిణ్యముగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వీలీన ప్రక్రియ చేపట్టడం ఇక్కడి స్థానికులకు ఎంతో క్షోభకు గురిచేసిందని అనడంలో సందేహం లేదన్నారు.ఇప్పటికీ మించిపోయింది ఏమి లేదని,ప్రజా సంక్షేమ దృష్టా విలీన కార్యక్రమాన్ని నిలిపివేయాలని బీఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నాం

## ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయం..

## రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి







**రాజేంద్రనగర్,డిసెంబర్02(సూర్యరేఖ)** నిత్యం ప్రజల మధ్య ఉంటూ..వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నానని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని ప్రేమావతిపేట చౌరస్తాలో పురాతన బాలబడి వద్ద అభివృద్ధి పనులలో భాగంగా నూతన కమిటీ హాల్,ప్రేమావతిపేట్ నూతన రజక సంఘం కమ్యూనిటీ హాల్ కోసం జీహెచ్‌ఎంసీ అధికారులు పార్టీ నాయకులతో కలిసి కాలనీలో పర్యటించారు.స్థానికంగా నెలకొన్న కాలనీ సమస్యలపై కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరించేందుకు సత్వర చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...ప్రజా సమస్యలు పరిష్కారంలో ఇతర డివిజన్ల కంటే మైలార్ దేవ్ పల్లి డివిజన్ ముందంజలో ఉన్నట్లు తెలిపారు. బాలబడి వద్ద రేపటినుంచి నూతన కమిటీ హాల్ పనులు ప్రారంభం అవుతాయని కాలనీవాసులకు తెలిపారు.అదే విధంగా రజక సంఘం కమ్యూనిటీ హాల్ కు సంబంధించి విలువైన త్వరగా ప్రణాళికలు ప్రాతిపాదనలు సిద్ధం చేసి వీలు అయినంత త్వరగా పనులు ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.మున్ముందు డివిజన్‌లో అనేక అభివృద్ధి పనులతోపాటు సేవా కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించడమే ప్రధాన ధ్యేయంగా కృషి చేస్తున్నట్లు తోకల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ కాలనీవాసులు అందరూ హర్షం వ్యక్తం చేస్తూ కృత్ఞతలు తెలిపారు.స్థానికంగా ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడినా వాటి పరిష్కారంపై దృష్టి పెట్టడం జరుగుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్,సురేష్ ముదిరాజ్,రఘు ముదిరాజ్,ఈ.రవి చక్రధర్ జగన్ కృష్ణ,తలారి చిన్న,బబ్లూ,శ్రీకాంత్ రెడ్డి మధుసూదన్,ఎన్ను శంకర్ రెడ్డి,జీహెచ్‌ఎంసీ ఏఈ నర్సింహ్మా మూర్తి,వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, రజక సంఘం కమిటీ సభ్యులు ప్రేమావతి పేట్ కమిటీ సభ్యులు,స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేటినుండి నుండి మూడవ విడత నామినేషన్ ప్రక్రియ

**ఎన్నికల సంఘం ఆదేశాలను పాటించాలి..**
**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





**నర్సాపూర్/కొల్చారం,డిసెంబర్02(సూర్యరేఖ)** నేటి నుండి చిలిపిచెడు కౌడిపల్లి కొల్చారం శివంపేట, వెల్దుర్తి,మాసాయిపేట్ మండలలో నామినేషన్ స్వీకరణకి ఏర్పాటు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సర్పంచ్,వార్డు సభ్యుల స్థానాలకు జరిగే మూడవ విడత నామినేషన్ స్వీకరణ ప్రక్రియకి పూర్తి ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.నేటి నుండి జరగబోవు మూడో విడత నామినేషన్ ప్రక్రియలో భాగంగా కొల్చారం ఎంపీడీవో కార్యాలయాన్ని కలెక్టర్ మంగళవారం సందర్శించారు.ఈ నెల3వ తేదీ నుండి 5వ తేదీ వరకు..07మండలాలకు సంబంధించిన183 గ్రామపంచాయతీలు,1528 వార్డులకు జరిగే మూడవ విడత నామినేషన్ ప్రక్రియకి సంబందించి అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉన్నారన్నారు.5 గంటలకు నామినేషన్ కేంద్రం గేటు మూసివేయాలని నామినేషన్ కేంద్రంలో ఉన్న అభ్యర్థుల నుండి మాత్రమే నామినేషన్లు స్వీకరించాలని,ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి ప్రక్రియను త్వరగా పూర్తి చేసేలా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఎన్నికల నిర్వహణలో అలసత్వం వహించే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.నామినేషన్ స్వీకరణ కేంద్రం ముందు గ్రామపంచాయతీలోని వార్డుల వారీగా ఫోటో ఓటర్ల జాబితా,రిజర్వేషన్ల వివరాలను ప్రదర్శించాలని,నామినేషన్ కేంద్రం నుండి 100 మీటర్ల పరిధిలో గుంపులుగా ఎవరిని అనుమతించరని..నామినేషన్ సమర్పించే అభ్యర్థులు ప్రతిపాదించే వారికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు.నామినేషన్ల స్వీకరణలో ఎన్నికల సంఘం జారీ చేసిన నియమాలకు లోబడి వ్యవహరించాలని,నామినేషన్ పత్రాల స్వీకరణ, నామినేషన్ల పరిశీలన,అభ్యర్థుల ప్రకటన గుర్తుల కేటాయింపు ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని అధికారులకు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి,తాహసిల్దార్ శ్రీనివాసాచారి ఎంపీడీవో రిటర్నింగ్ అధికారులు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను విజయవంతం చేస్తాం..

**రాష్ట్ర ఐటీ,జిల్లా మంత్రి శ్రీధర్ బాబు**



**రంగారెడ్డి జిల్లా,డిసెంబర్02(సూర్యరేఖ)** ఈనెల 8,9వ తేదీలలో జరగబోయే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ను విజయవంతం చేయడం జరుగుతుందని రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖమంత్రి జిల్లా మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.ప్రతి ఒక్కరూ ఫ్యూచర్ సిటీలో "తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను మంత్రి హాజరై పరిశీలించారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా గ్లోబల్ సమ్మిట్ వేదికను రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ,జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు పరిశీలించారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు,ఇతర విభాగాల ఉన్నతాధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మంత్రి సమ్మిట్ ప్రాంగణంలో ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి అధికారులకు సలహాలు,సూచనలు చేశారు.ఈ నెల 5వ తేదీలోపు పనులన్నీ పూర్తి చేయాలని ఎక్కడ పనులను పెండింగులో పెట్టకుండా వేగవంతగా పూర్తి చేయాలని,6వ తేదీన డ్రై రన్ చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రపంచం దృష్టిని ఆకర్షించేలా తెలంగాణ బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తం అయ్యేలా ఏర్పాట్లు చేయాలని,ఏ ఒక్క చిన్న పొరపాటు జరగకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచనలు చేశారు. విభాగాల వారీగా అప్పగించిన బాధ్యతలు,వాటి పురోగతిపై సమీక్షించారు.ఇతర దేశాలు రాష్ట్రాల నుంచి వచ్చే డెలిగేట్స్ అతిథులు వారికి ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకోవాలని పార్కింగ్, లాజిస్టిక్స్ హాస్పిటాలిటీ శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు,ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి,ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రెటరీ వికాస్ రాజ్,రెవెన్యూ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్,ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటి కమిషనర్ శశాంక, రాచకొండ కమీషనర్ సుధీర్ బాబు,ప్రోటోకాల్ సెక్రటరీ నర్సింహా రెడ్డి,అధికారులు ప్రేమ్ రాజ్,హైదరాబాద్ మెట్రోపాలిటన్ నీటి సరఫరా బోర్డు ఎండీ కె.అశోక్ రెడ్డి,జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి, ఆర్ అండ్ బి,ఫైర్ సేఫ్టీ, ట్రాన్స్పోర్ట్,ఆర్టీసీ టిజిఎస్పీడిసిఎల్ టూరిజం ఆరోగ్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు

**ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ప్రశాంత్ జీవన్ పాటిల్,**
**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**




**రంగారెడ్డి జిల్లా బ్యూరో,డిసెంబర్02(సూర్య రేఖ) :** రంగారెడ్డి జిల్లాలో ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ప్రశాంత్ జీవన్ పాటిల్,జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు.మంగళవారం గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ప్రశాంత్ జీవన్ పాటిల్,జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సమక్షంలో నిర్వహించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు.ఈ ప్రక్రియను జనరల్ అబ్జర్వర్ ప్రశాంత్ జీవన్ పాటిల్,జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ సి.నారాయణ రెడ్డి నిశితంగా పరిశీలించారు.జిల్లాలోని రంగారెడ్డి జిల్లాలో రెవెన్యూ డివిజన్లలోని ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్,వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు,ఓపీఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు.స్థానికత,విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని,ర్యాండమైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు.జిల్లాలోని 526 గ్రామ పంచాయతీల సర్పంచ్,4668 వార్డు స్థానాలకు ఎన్నికల నిర్వహణ కోసం 20 శాతం రిజర్వ్ స్టాఫ్ కలుపుకుని ప్రిసైడింగ్ అధికారులతోపాటు ఓపీఓల ర్యాండమైజేషన్ జరిపారు.అనంతరం పోలింగ్ సిబ్బంది శిక్షణ కార్యక్రమంలో ప్రిసైడింగ్ అధికారులు అన్ని విషయాల్లో అప్రమత్తంగా ఉండాలని,ఎన్నికల విధులు పూర్తి అవగాహనతో ఎలాంటి పొరపాట్లు జరగకుండా,రీపోలింగ్ కు అస్కారం లేకుండా విధులు నిర్వర్తించాలని జనరల్ అబ్జర్వర్ సూచించారు.ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్,జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి,డీపీఓ సురేష్ మోహన్,నోడల్ అధికారి శ్రీలక్ష్మి,నోడల్ అధికారులు,పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అభ్యర్థులు ధైర్యంగా ఉండాలి

ప్రలోభాలకు అధికార పార్టీ గురి చేసే ప్రయత్నం..
రాజ్యాంగ పద్ధతిలో ఎన్నికలు జరగాలి..
అధికారులు పక్షపాతం చూపించకుండా చర్యలు తీసుకోవాలి..
నిజాంపేట బీఆర్ఎస్ అభ్యర్థి శ్రీకాంత్ను భారీ మెజార్టీతో గెలిపించాలి..
మెదక్ మాజీ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి





**రామాయంపేట,డిసెంబర్02(సూర్యరేఖ)** స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే బీఆర్ఎస్ అభ్యర్థులు ధైర్యంగా ఉండాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి సూచించారు. అధికారపార్టీ పలు ప్రలోభాలకు గురిచేసి వేరే వారు గెలవకుండా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆమె ఆరోపించారు.రాజ్యాంగ పద్ధతిలో ఎన్నికలు జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.మెదక్ జిల్లాతో పాటు నియోజకవర్గంలో బీఆర్ఎస్ కు బలమైన క్యాడర్ ఉందని ఆమె గుర్తు చేశారు.ఈ విషయంలో అభ్యర్థులు కూడా ధైర్యంగా ఉండి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నిజాంపేట సర్పంచ్ అభ్యర్థిగా శ్రీకాంత్ ను నామినేషన్ వేయించడం జరుగుతుందని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సేవలు చేసిన తగిన ప్రాధాన్యత రాకపోవడం వల్ల చాలామంది అసంతృప్తితో బీఆర్ఎస్ పార్టీ వైపు చూస్తున్నారని ఆమె గుర్తు చేశారు.తాము ప్రజల్లో ఉండి ప్రజలకు సేవ చేసి అభివృద్ధికి సహకరించే వారికి మాత్రమే అండగా ఉంటామని అదే బీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతమని తెలిపారు.

# ఆరవ వార్డు అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా

**అధికార పార్టీ బలపరిచిన ఆరవ వార్డు అభ్యర్థి దండు పోచయ్య ముదిరాజ్**





**మనోహరాబాద్,డిసెంబర్02(సూర్యరేఖ)** కాళ్లకల్ గ్రామంలోని ఆరవ వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఆరో వార్డు అభ్యర్థి దండు పోచయ్య ముదిరాజ్ అన్నారు.సోమవారం నామినేషన్ ను పురస్కరించుకొని గ్రామంలో పెద్ద సంఖ్యలో గ్రామ, వార్డు ప్రజలతో ర్యాలీ తీస్తూ సోమవారం నామినేషన్ వేశారు.ఈ సందర్భంగా అభ్యర్థి దండు పోచయ్య ముదిరాజ్ మాట్లాడుతూ...వార్డు అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడానికి గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తూముకుంట నర్సారెడ్డి, అధికారుల సహకారంతో వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి గ్రామ పంచాయతీలోనే ఉత్తమ వార్డుగా తీర్చిదిద్దుతానని తెలిపారు.వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యను తీర్చడంతో పాటు పలు అభివృద్ధి పనులు చేస్తానని ప్రజలకు తెలిపారు. వార్డులో ఇంకా పరిష్కారం కావాల్సిన సమస్యలు ఎన్నో ఉన్నాయని,వాటిని అధికారులను ప్రశ్నించి పరిష్కరించే దిశగా వార్డులోని మహిళా సంఘాల, గ్రామస్తుల సలహాలు సహకారంతో ముందుకు సాగుతానన్నారు.పేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చూడటం, యువతకు ఉపాధి అవకాశాలు,క్రీడా మౌలిక వసతులు,మహిళల శ్రేయస్సుకోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటాను.వార్డు ప్రజలు మీ సహకారాన్ని అందించి గెలిపించాలని కోరారు.

# ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరిస్తాం

## ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు ముందుండాలి..

## రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి








**రాజేంద్రనగర్,డిసెంబర్02(సూర్యరేఖ) :** మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా దృష్టి సారించడం జరుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ లక్ష్మీగూడలో సమస్యలను తోకల శ్రీనివాస్ రెడ్డికి వివరించారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డికి సమస్యలను కాలనీవాసులు వివరించారు.అంతేకాకుండా ఎన్నో రోజులుగా సంఘం సభ్యులు విజ్ఞప్తి శాఖ గ్రౌండ్ లో నూతన కమిటీ హాల్ కోసం రాజేంద్ర నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...డివిజన్ పరిధిలోని అన్ని బస్తీల్లోని సమస్యలను పరిష్కరిస్తానని తోకల శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. త్వరితగతిన నూతన పనుల కోసం ప్రణాళికలు ప్రాతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు.వీలైనంత త్వరగా పనులు ప్రారంభం అయ్యే విధంగా అధికారులను చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు మరింత చురుకుగా వ్యవహరించాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షుడు ఆడికే జనార్ధన్,బీ.రఘు సాగర్ ఎన్.శంకర్ అడికే సత్యనారాయణ అడికే మహేందర్ గోవింద్ సాగర్ ఎన్.అశోక్ ఏ.భాస్కర్,బీ.కిరణ్ సాగర్ ఎం.ప్రభాకర్ జీ.శ్రీనివాస్ అడికే సంతోష్,జీ.విక్కీ గౌడ్,అడికే శివశంకర్ అడికె అరుణ్ టి.పృథ్వీరాజ్, స్థానికవాసులు పాల్గొన్నారు.

## జలమండలిలో 6 మంది ఉద్యోగులు పదవీ విరమణ



**రాజేంద్రనగర్,డిసెంబర్02(సూర్య రేఖ) :** జలమండలి పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న 6 మంది ఉద్యోగులు పదవీ విరమణ పొందారు. వీరందరిని ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో అధికారులు సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.పదవీ విరమణ ద్వారా లభించే గ్రాట్యూటీ వంటి తదితర ప్రయోజనాలు చెక్కు రూపంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో పీ అండ్ ఏ సీజీఎం సురేష్,జీఎం సరస్వతి,ఉద్యోగులు పాల్గొన్నారు.

## పారిశ్రామికోత్పత్తి మందగమనం



దేశ ఆర్థిక వ్యవస్థలో అత్యంత కీలకమైన పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపీ) మందగించింది. ప్రజల ఆదాయాలు సన్నగిల్లడంతో డిమాండ్ పడిపోవడంతో అంతిమంగా పారిశ్రామిక ఉత్పత్తిపై ప్రతికూల ప్రభావం పడుతోంది. ముఖ్యంగా విద్యుత్, మైనింగ్, తయారీ రంగాలు అత్యంత పేలవమైన డిమాండ్ను చవి చూశాయి. ఈ నేపథ్యంలోనే ఈ ఏడాది అక్టోబర్లో పారిశ్రామికోత్పత్తి సూచీ 0.4 శాతానికి మందగించింది. కేంద్ర గణాంకాల శాఖ (ఎన్ఎస్ఓ) సోమవారం విడుదల చేసిన రిపోర్ట్ ప్రకారం.. ఐఐపీ 0.4 శాతానికి పరిమితమై ఏడాది కనిష్ట స్థాయిని చవి చూసింది. 2024 అక్టోబర్లో 3.7 శాతం వృద్ధిని కనబర్చింది. ఈ ఏడాది సెప్టెంబర్ ఐఐపీ గణాంకాలను 4 శాతం నుంచి 4.6 శాతానికి సవరించింది. ఐఐపీలో ప్రధానమైన తయారీ రంగం 2025 అక్టోబర్లో 1.8 శాతం పెరుగుదలతో సరిపెట్టుకుంది. గతేడాది ఇదే నెలలో తయారీ రంగం 4.4 శాతం వృద్ధిని సాధించింది. ఇదే నెలలో మైనింగ్ ఉత్పత్తి మైనస్ 0.9 శాతంగా ఉండగా.. గడిచిన అక్టోబర్లో రెట్టింపై మైనస్ 1.8 శాతానికి క్షీణించింది. విద్యుత్ ఉత్పత్తి 2024 అక్టోబర్లో మైనస్ 2 శాతంగా ఉండగా.. 205 అక్టోబర్లో మరింత పతనమై మైనస్ 6.9 శాతానికి కుంచించుకుపోయింది. క్యాపిటల్ గూడ్స్ విభాగం 2.4 శాతానికి తగ్గగా.. ఏడాది క్రితం 2.9 శాతం పెరుగుదల ఉంది. కన్స్యూమర్ డ్యూరెబుల్స్ ఉత్పత్తి 4.4 శాతం నుంచి 2.8 శాతానికి పడిపోయింది. తయారీ రంగంలో 23 పరిశ్రమల విభాగాల్లో 9 మాత్రమే సానుకూల వృద్ధిని నమోదు చేశాయి. ఆర్థిక సంవత్సరం 2025-26 ఏప్రిల్-అక్టోబర్ కాలంలో దేశ పారిశ్రామిక ఉత్పత్తి 2.7 శాతానికి పడిపోయింది. గతేడాది ఇదే కాలంలో 4 శాతం పెరుగుదల చోటు చేసుకుంది.

## నవంబరులో వాహన విక్రయాల రికార్డు



పండగ సీజన్ తరవాతా కొనుగోలుదార్ల నుంచి గిరాకీ బాగుండటంతో, గత నెలలో వాహన టోకు విక్రయాలు పెరిగాయి. దిగ్గజ సంస్థలు మారుతీ సుజుకీ, టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా 2024 నవంబరుతో పోలిస్తే, గత నెలలో బలమైన గణాంకాలను నమోదు చేశాయి. మారుతీ సుజుకీ ఇండియా 40 ఏళ్లలోనే అత్యధికంగా నవంబరులో 2,29,021 వాహనాలను విక్రయించింది. ఇందులో దేశీయ డీలర్లకు 1,70,971 వాహనాలను సరఫరా చేసింది. 2024 నవంబరులో సరఫరా చేసిన 1,41,312 వాహనాలతో పోలిస్తే ఇవి 21% అధికం. ఎగుమతులు 28,633 నుంచి 46,057కు పెరిగాయి. తేలికపాటి వాణిజ్య వాహనం సూపర్ క్యారీ వాహనాలు 3622 అమ్ముడయ్యాయి. చిన్న కార్లు, స్పోర్ట్స్ వినియోగ వాహనాల (ఎస్యూవీ)తో పాటు అన్ని విభాగాల్లో సంస్థ వృద్ధి కనబరిచింది. పెండింగ్లోనే 1.50 లక్షల కార్లు: నవంబరులో రిటెయిల్ వృద్ధి 31 శాతమని మారుతీ సుజుకీ ఇండియా సీనియర్ ఎగ్జిక్యూటివ్ అధికారి (మార్కెటింగ్, విక్రయాలు) పార్థో బెనర్జీ వెల్లడించారు. చిన్న కార్లలో ఎస్ప్రెసో, ఆల్టో, కె10, సెలెరియో, వ్యాగన్ఆర్ విక్రయాల్లో 37% వృద్ధి నమోదైందని తెలిపారు. తమ మొత్తం వాహన విక్రయాల్లో ఎస్యూవీల వాటా 30 శాతమని పేర్కొన్నారు. ప్రస్తుతం 8 మోడళ్ల నిల్వలు లేవని, బుకింగ్లు సుమారు 1.5 లక్షలు పెండింగ్లో ఉన్నాయని వెల్లడించారు. కార్లకు గిరాకీ బలంగా ఉంటుందని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పరిశ్రమ 5-6% వృద్ధి నమోదు చేస్తుందని అభిప్రాయపడ్డారు.

## అలాంటి ఆటగాళ్లు వదులుకోవడం అంత తేలికైన విషయం కాదు : హేమంగ్ బదానీ

దక్షిణాఫ్రికా డ్యాషింగ్ బ్యాట్స్మెన్ ఫఫ్ డు ప్లెసిస్ను జట్టును తప్పించడం అంత తేలిక నిర్ణయం కాదని ఢిల్లీ క్యాపిటల్స్ కోచ్ హేమంగ్ బదాలీ పేర్కొన్నారు. డు ప్లెసిస్ తన ఐపీఎల్ కెరీర్లో చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, రైజింగ్ పూణే సూపర్జెయింట్స్ బరిలోకి దిగాడు. గత సీజన్లో ఢిల్లీ క్యాపిటల్స్లో సభ్యుడిగా ఉన్నాడు. అయితే, బదానీ మాట్లాడుతూ 'ఫఫ్ డు ప్లెసిస్ లాంటి ఆటగాడిని వదులుకోవడం అంత సులభం కాదు. సంవత్సరాలుగా ఐపీఎల్లో అద్భుతంగా రాణించాడు. అతని జట్టులో నుంచి తప్పించడం కఠినమైన నిర్ణయం' అని జియోస్టార్లో జరిగిన టాటా ఐపీఎల్ రిటెన్షన్ షోలో బదానీ వ్యాఖ్యానించాడు. మరింత దూకుడుగా ఉండే, జట్టు ఆటతీరుకు అనుగుణంగా మారే యువ ప్లేయర్ల కోసం ప్రయత్నించాల్సిన సమయం ఆసన్నమైందని భావించామని తెలిపాడు.

# కామారెడ్డిలో అక్రమ నిర్మాణాలు నిబంధనలు పాటించకుండానే కట్టడాలు

అనుమతికి మించి భారీగా బహుళ అంతస్తులు..
సెట్‌బ్యాక్ వదలకుండా..డొమెస్టిక్ పర్మిషన్‌తో జోరుగా కమర్షియల్ నిర్మాణాలు
మున్సిపాలిటీ ఆదాయానికి గండికొడుతున్న వైనం
మెండుగా అధికార పార్టీ నేతల అండదండలు..
నోటీసులతోనే సరిపెడుతున్న మున్సిపల్ అధికారులు



**కామారెడ్డి,డిసెంబర్ 02(సూర్యరేఖ)** కామారెడ్డి మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి.అధికారుల అండ దండలతో ఎక్కడపడితే అక్కడ ఇష్ట రాజ్యాంగ బహుళ అంతస్తులను నిర్మిస్తున్నారు.నిబంధనలకు విరుద్ధంగా కొన్ని అనుమతులు లేకుండా మరికొన్ని అడ్డు అదుపు లేకుండా నిర్మాణాలు కొనసాగుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 35వ వార్డులో దేవునిపల్లి మజీద్ దగ్గర డ్రైనేజీపైనే ర్యాంప్ వేశారు.అయినా మున్సిపల్ అధికారులు అటువైపు కన్నెత్తి గూడ చూడడం లేదు.వాహనాదారులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న పట్టించుకునే నాధుడే లేడు.కొన్ని ఏరియాలలో సెట్ బ్యాక్ వదలకుండా డొమెస్టిక్ పర్మిషన్తో జోరుగా కమర్షియల్ నిర్మాణాలు సాగుతున్నాయి. మున్సిపాలిటీ ఆదాయానికి గండి కొడుతున్న లంచాల నిద్రమత్తులో అధికారులు వ్యవహరిస్తున్నారు.దీనికి తోడు అధికార పార్టీ నేతల అండా దండాలు ఉండడంతో నోటీసులతోనే మున్సిపల్ శాఖ అధికారులు సరిపెడుతున్నారు. ఇలిచిపూర్ శివారులో 40ఫీట్ల రోడ్డుకు 30 ఫీట్ల రోడ్డును చేసి రోడ్డుకు ఇరువైపులా భవనాలు నిర్మిస్తున్నారు.దీంతో ఎదురుగా వస్తున్న వాహనాలకు ఇబ్బందులకు గురవుతున్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిజాంసాగర్ చౌరస్తాలో మూడు వస్త్ర దుకాణాలు నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టారు. దీంతో ప్రజలకు తీవ్ర అంతరాయం జరుగుతుంది. అధికారులు అధికారులు ప్రజలకు న్యాయం చేయాలని కామారెడ్డి ప్రజలు కోరుతున్నారు.

**-జోగుతున్న మున్సిపల్ అధికారులు..**

ఇండ్ల నిర్మాణాలు,అనుమతులను టౌన్ ప్లానింగ్ విభాగం మానిటర్ చేస్తుంది.పర్యవేక్షణ కొరవడటంతో ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతున్నారు.అక్రమ నిర్మాణాలను అడ్డుకునే వారే కరువయ్యారంటే మున్సిపల్‌లో పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. క్షేత్రస్థాయిలో పర్యటించి అనుమతుల మేరకే నిర్మాణాలు కొనసాగుతున్నాయా లేదా అని అధికారులు పరిశీలించడం లేదు.మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు వెళ్లగానే కేవలం నోటీసులు ఇచ్చి సరిపెడుతున్నారు.ఆ తర్వాత పట్టించుకోకుండా నిద్ర నటిస్తున్నారు.

# హిల్ట్ భూములపై బీఆర్‌ఎస్ పోరాటం



**హైదరాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటానికి భారత రాష్ట్ర సమితి సిద్ధమైంది. హైదరాబాద్ మహానగర పరిధిలో రూ. 5 లక్షల కోట్ల విలువైన పారిశ్రామిక భూములను 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీపేరుతో ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, దాన్ని అడ్డుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్రవ్యాప్తంగా సీనియర్ నాయకులతో కూడిన 'నిజనిర్ధారణ బృందాలను' నియమించారు. దీనిలో భాగంగా పార్టీ ముఖ్య నేతలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేటీఆర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, క్షేత్రస్థాయి పర్యటనలపై దిశానిర్దేశం చేశారు.బీఆర్ఎస్ ముఖ్య నేతలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత ప్రభుత్వాలు పరిశ్రమల స్థాపన, ఉపాధి కల్పన కోసం అతి తక్కువ ధరకే కేటాయించిన భూములను, ఇప్పుడు 'మల్టీ యూజ్ జోన్' పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి మారుస్తున్నారని ఆరోపించారు. సుమారు 9,300 ఎకరాల విలువైన భూములను మార్కెట్ విలువ కంటే అతి తక్కువకు, కేవలం ఎస్.ఆర్.ఓ రేటులో 30 శాతానికే రెగ్యులరైజ్ చేసి, సుమారు రూ. 5 లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టే కుట్ర జరుగుతోందని కేటీఆర్ ఆరోపించారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టడానికి, కనీసం స్మశాన వాటికలకు కూడా స్థలాలు లేవని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం, వేల కోట్ల విలువైన భూములను మాత్రం ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తోందని ఆయన మండిపడ్డారు. ఈ కుంభకోణం నిజా నిజాన్ని ప్రజల ముందు ఉంచాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.ప్రభుత్వ విధానాన్ని ఎండగట్టేందుకు, హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న పారిశ్రామిక వాడలను 8 క్లస్టర్లుగా విభజించి, పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో బృందాలు డిసెంబర్ 3, 4 తేదీల్లో క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తాయి. ఈ పర్యటనలలో బీఆర్ఎస్ నాయకులు స్థానిక నాయకులను, ప్రజలను కలుపుకుని, వాస్తవ మార్కెట్ విలువకు, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ఉన్న భారీ వ్యత్యాసాన్ని ప్రజల ముందు ఉంచాలని ప్లాన్ చేశారు. ఈ పర్యటనల్లో, పారిశ్రామిక వాడల ద్వారా ప్రజా ఉపయోగ కార్యక్రమాలు ఏమేం చేయవచ్చు, అక్కడి స్థానిక ప్రజల సుదీర్ఘకాల డిమాండ్లు, ఆకాంక్షలను కూడా పార్టీ నేతలు తెలుసుకోనున్నారు. ఒకప్పుడు పారిశ్రామిక వాడల ఏర్పాటు కోసం ప్రజలు భూములు ఇచ్చిన తీరును, ప్రభుత్వాలు అత్యంత చవకగా పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టిన అంశాన్ని, వాటి అసలు ఉద్దేశాలను ఈ బృందాలు ప్రజలకు వివరించనున్నాయి.డిసెంబర్ 3, 4 తేదీలలో స్కామ్‌పై నిజనిర్ధారణ కోసం ఃఖీా పార్టీ ఏర్పాటు చేసిన ఎనిమిది బృందాలు వివిధ ప్రాంతాల్లో పర్యటించనున్నాయి. క్లస్టర్-1లో మాజీ మంత్రి హరీష్ రావు నేతృత్వంలో గంగుల కమలాకర్, దేశపతి శ్రీనివాస్ మరియు మెదక్ ఎమ్మెల్యేల బృందం పాశమైలారం, పటాన్ చెరువు, రామచంద్రాపురం ప్రాంతాలను సందర్శించి స్కామ్ ఎలా జరుగుతుందో వివరించనున్నారు. క్లస్టర్-2లో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, సురభి వాణీ దేవి, ఉప్పల్ నాయకులు కలిసి నాచారం, మల్లాపూర్, ఉప్పల్, చెర్లపల్లి ప్రాంతాల్లో పర్యటిస్తారు. క్లస్టర్-3కు సంబంధించి మధుసూదనాచారి, మర్రి రాజశేఖర్ రెడ్డి, రవీందర్ రావు మౌలాలి, కుషాయిగూడ పారిశ్రామిక వాడలను సందర్శించి భూముల ధర, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న చర్యలను ప్రజలకు వివరిస్తారు.ముఖ్యంగా క్లస్టర్-4లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సత్యవతి రాథోడ్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, కేపీ వివేకానందతో కలిసి జీడిమెట్ల, కూకట్‌పల్లి ప్రాంతాల్లో పర్యటించనున్నారు. మరోవైపు క్లస్టర్-5లో తలసాని శ్రీనివాస్ యాదవ్, కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, నవీన్ రావు సనత్ నగర్, బాలానగర్ ఏరియాలను పరిశీలిస్తారు. క్లస్టర్-6లో చామకూర మల్లారెడ్డి, శంభీపూర్ రాజు మేడ్చల్ ఇండస్ట్రియల్ పార్కుకు వెళ్తారు. క్లస్టర్-7లో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, స్వామి గౌడ్, మంచిరెడ్డి కిషన్ రెడ్డి, కార్తీక్ రెడ్డి కాటేదాన్, హయత్ నగర్ లో పర్యటిస్తారు. చివరగా క్లస్టర్-8లో మాజీ మంత్రి మహమూద్ అలీ, దాసోజు శ్రవణ్, ఎండీ సలీం చందులాల్ బారాదరి పారిశ్రామిక వాడను సందర్శించి వాస్తవాలను ప్రజలకు వివరిస్తామని బీఆర్ఎస్ నేతలు తెలిపారు.

# జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగావాహన తనిఖీలు

## దొంగల మర్రి చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్





**జగిత్యాల :** సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.కొడిమ్యాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా బార్డర్ వద్ద ఏర్పాటు చేసిన దొంగల మర్రి చెక్‌పోస్ట్ ను ఎస్పీ గారు ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేస్తునామని, నగదు, మద్యం, ఉచిత పంపిణీలు, ఇతర ప్రలోభాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతున్నదని తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున పోలీసులు అన్ని శాఖల సమన్వయంతో ఎన్ఫోర్స్మెంట్ డ్రైవ్‌ను కఠినంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు."ఓటర్లను ప్రలోభ పెట్టే ఏ చర్యలకు కూడా ఎవరూ పాల్పడవద్దు అని ఎన్నికలకు సంబంధించి అక్రమంగా నగదు, మద్యం లేదా వస్తువులు తరలిస్తే, సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటాం అన్నారు. సరైన ఆధారాలు లేకుండా భారీ మొత్తంలో డబ్బులు తీసుకెళ్తే సీజ్ చేయడం జరుగుతుందని ,అత్యవసర అవసరాలకు నగదు తీసుకెళ్తే తగిన బిల్లులు, పత్రాలు వెంట ఉంచుకోవాలని ఎస్పీ సూచించారు.చెక్‌పోస్ట్ వద్ద సిబ్బంది ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా, పకడ్బందీగా తనిఖీ చేయాలని, అప్రమత్తంగా వ్యవహరించాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు.ఎస్పీ వెంట మల్యాల సీఐ రవి, ఎస్ఐ సందీప్, చెక్‌పోస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## కోరుట్ల సాయి జీనియస్ హైస్కూల్‌లో జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం

**కోరుట్ల :** పట్టణంలోని సాయి జీనియస్ హైస్కూల్ లో ప్రతి ఏడాది లాగే డిసెంబర్ 2న మంగళవారం జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవాన్ని ఈ ఏడాది కూడా ఘనంగా నిర్వహించారు. 1994లో జరిగిన భోపాల్ గ్యాస్ విపత్తులో ప్రాణాలు కోల్పోయిన నిరపరాధు లకు అంకితమిస్తూ ఈ కార్యక్రమనీ నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి జీనియస్ హైస్కూల్ కరస్పాండెంట్ చౌకి రమేష్ మాట్లాడుతూ పారిశ్రామిక విపత్తులు, మానవ నిర్లక్ష్యం వల్ల ఏర్పడే కాలుష్యం, పర్యావరణంపై వాటి తీవ్రమైన ప్రభావం గురించి విద్యార్థి, విద్యార్థులకు అవగాహన కల్పించారు. గాలి, నీరు, నేల వంటి వివిధ రకాల కాలుష్యాన్ని నియంత్రించాల్సి న అవసరం, ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవ్వాల్సిన బాధ్యత గురించి వివరించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు కాలుష్య నియంత్రణపై వ్యాసరచన పోటీ నిర్వహించగా, విజేత లకు స్కూల్ యాజమాన్యం బహుమతులు అందజేసింది. ఉపాధ్యాయులు, విద్యార్థి, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గూడెం

**సంగారెడ్డి :** పటాన్ చెరు నియోజకవర్గం పరిధిలో తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ముత్తంగిలో శాండ్విక్ పరిశ్రమ సౌజన్యంతో కోటి రూపాయలతో చేపట్టిన ఆర్వో వాటర్ ఏటీఎం, బయో కంపోసిట్ కేంద్రం, అంగన్వాడి ప్రాథమిక పాఠశాలలపై ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్, సోలార్ స్ట్రీట్ లైట్స్, ఎలక్ట్రిక్ చెత్త సేకరణ ఆటోలను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ముత్తంగి డిఎన్ కాలనీ నుండి పాశమైలారం 100 ఫీట్ల రహదారి వరకు రెండు కోట్ల పదిలక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సిసి మరియు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముత్తంగి అభివృద్ధి కోసం శాండ్విక్ పరిశ్రమ అందిస్తున్న సహకారాన్ని అభినందించారు. రాబోయే రోజుల్లో గ్రామ అభివృద్ధి కోసం మరిన్ని నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు నియోజకవర్గంలోని వివిధ పరిశ్రమల సిఎస్ఆర్ నిధుల ద్వారా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామాల మధ్య మెరుగైన రవాణా సౌకర్యం అందించేందుకు అంతర్గత రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఉపేందర్, తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి, శాండ్విక్ పరిశ్రమ సిఎస్ఆర్ రెడ్డి రవి అరోరా, సీనియర్ నాయకులు శ్రీనివాస్, శ్రీనివాస రెడ్డి, మేరాజ్ ఖాన్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీల్లో జగిత్యాల విద్యార్థుల ప్రతిభ



**జగిత్యాల :** ఆంధ్రప్రదేశ్ విశాఖపట్నం లోని రాజీవ్ ఇండోర్ స్టేడియంలో 28 వ జాతీయ స్థాయి కరాటే పోటీలలో జగిత్యాల ఒకినావా మార్షల్ ఆర్ట్ అకాడమీ కి చెందిన క్రీడాకారులు పాల్గొని 8 పథకాలు సాధించారని జగిత్యాల జిల్లా స్పోర్ట్స్ కరాటే అధ్యక్షులు మర్రిపెల్లి శ్రీనివాస్ తెలిపారు. జగిత్యాల కు చెందిన విద్యార్థులుకె. చైతన్య జూనియర్స్ కుమితే ( ఫైట్ ) విభాగంలో బంగారు పథకం, బి. సౌమిత్ రాజ్ వెండి పథకం సాధించగా సి హెచ్. శ్రీనిధి కుమితే ( ఫైట్ ) విభాగంలో బంగారు పథకం, కటా విభాగంలో కాంస్య పథకం, కె. రిషిక కుమితే ( ఫైట్ )విభాగంలో వెండి పథకం కటా విభాగంలో కాంస్య పథకం ఎం. లాస్యశ్రీ అండర్ -14 లో కుమితే ( ఫైట్ ) లో కాంస్య పథకం, కటా లో కాంస్య పథకం సాధించారని అన్నారు. పథకాలు సాధించిన విద్యార్థులను ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ చీఫ్ ఆఫీసియల్ వసంత్ కుమార్, సీనియర్ కరాటే మాస్టర్ మర్రిపెల్లి లింగయ్య,ఆనంతుల కాంతారావు తదితరులు అభినందించారు.

## జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల :** శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల (డిసెంబర్ 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు,రాస్తా రోకోలు,నిరసనలు, ర్యాలిలు,పబ్లిక్ మీటింగ్ లు,సభలు,సమావేశాలు నిర్వహించరదాని,నిబంధనలకు విరుద్దిదంగా డి.జే వినియోగించారాదని ఎస్పీ తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని ఎస్పీ సూచించారు.

## పవన్ సినిమాలు ఆడనివ్వం



**హైదరాబాద్ :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన "కోనసీమ దిష్టి" వ్యాఖ్యలు రాజకీయ దుమారాన్ని రేపుతున్నాయి. ఈ వ్యాఖ్యలపై తెలంగాణ నేతలు తీవ్రంగా స్పందిస్తున్నారు. తాజాగా తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి... పవన్‌పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పవన్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేకపోతే తెలంగాణలో ఆయన సినిమాలను ఆడనివ్వబోమని హెచ్చరించారు.ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ.. "పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు నన్ను తీవ్రంగా బాధించాయి. తెలంగాణ ప్రజల దిష్టి వల్ల కాదు, గత ఆంధ్ర పాలకుల వల్లే ఇక్కడి ప్రజలు ఫ్లోరైడ్ నీళ్లు తాగారు. ఈ విషయం తెలుసుకోకుండా మాట్లాడటం సరికాదు. ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలి. లేదంటే, సినిమాటోగ్రఫీ మంత్రిగా చెబుతున్నా.. తెలంగాణలోని ఒక్క థియేటర్‌లో కూడా ఆయన సినిమా విడుదల కాదు" అని స్పష్టం చేశారు.అనంతరం పవన్ సోదరుడు చిరంజీవిని ప్రస్తావిస్తూ.. "చిరంజీవి ఒక సూపర్ స్టార్, ఆయన చాలా మంచి వ్యక్తి. కానీ, పవన్ కల్యాణ్‌కు రాజకీయ అనుభవం లేనట్లుంది. అందుకే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారు" అని కోమటిరెడ్డి అభిప్రాయపడ్డారు. పవన్ వ్యాఖ్యలపై తెలంగాణలో వ్యతిరేకత పెరుగుతున్న నేపథ్యంలో ఈ వివాదం మరింత ముదిరేలా కనిపిస్తోంది.

**అసలు పవన్ ఏమన్నారంటే?**

ఇటీవల పవన్ గోదావరి జిల్లాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గోదావరి జిల్లాల పచ్చదనం వల్లే ఆంధ్రప్రదేశ్ విడిపోయిందని అన్నారు. తెలంగాణ నేతల దిష్టి తగలడం వల్లే గోదావరి జిల్లాల్లో కొబ్బరి చెట్లు ఎండిపోతున్నాయని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై తెలంగాణ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు.

# ఆత్మవిశ్వాసమే ఆయుధం

విద్యార్థులు ఒత్తిడికి గురికావొద్దు..
విద్యార్థులు పరీక్షల సమయంలో ప్రణాళికాబద్ధంగా,సబ్జెక్టుల వారిగా పరీక్షలకు ప్రిపేర్ కావాలి..
ప్రణాళికతో చదివితే పరీక్షల్లో విజయం తథ్యం..
రవికుమార్ కాపూరి..విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికావొద్దు..



**నాంపల్లి,హైద్రాబాద్,డిసెంబర్ 02(సూర్యరేఖ)** విద్యార్థులు పరీక్షా సమయంలో మానసిక ఒత్తిడికి గురికాకూడదని న్యూజెన్ హైస్కూల్ కరస్పాండెంట్, తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మెనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా)ఆసిఫ్ నగర్ మండల కమిటీ అధ్యక్షులు రవికుమార్ కాపూరి విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా "సూర్యరేఖ" ప్రతినిధితో మాట్లాడుతూ... విద్యార్థులు పరీక్షల సమయంలో ఒక ప్రణాళికాబద్ధంగా సబ్జెక్టుల వారిగా పరీక్షలకు ప్రిపేర్ కావాలన్నారు. త్వరలో మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించి విద్యార్థులు పరీక్షలపై గల భయాలను తొలగిస్తామని అన్నారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్య సాధన దిశగా కృషి చేయాలన్నారు.మానసిక ఆరోగ్య సమస్య చెప్పుకోవడానికి వెనుకాడకూడదని సూచించారు. న్యూజెన్ హైస్కూల్ ప్రిన్సిపల్ స్వేతాకాపూరి మాట్లాడుతూ.. విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికావద్దని చూచించారు. విద్యార్థులు పరీక్షల సమయంలో ప్రణాళికాబద్దంగా,సబ్జెక్టుల వారిగా పరీక్షలకు ప్రిపేర్ కావాలని హితబోధ చేశారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్య సాధన దిశగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. మానసిక ఆరోగ్య సమస్య చెప్పుకోవడానికి వెనుకాడకూడదని ఉపాధ్యాయులకు తల్లి దండ్రులకు గని తెలియపరచాలని సూచించారు. అలాగే నిద్రలేమి చదువు పట్ల టెన్షన్ ఆహారపు విధానాల్లో మార్పులు నిరంతరం విచారం వంటి వాటివల్ల మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందని తెలిపారు. అలాగే పరీక్షల్లో పాస్ అవుతామా,ఫెయిల్ అవుతామా అని భయపడకూడదని,పట్టుదలతో చదవాలని పత్రికాముఖంగా న్యూజెన్ హైస్కూల్ ప్రిన్సిపల్ స్వేతా కాపూరి విద్యార్థులకు వివరించారు.

## శ్రీరామకాలనీలో రూ.44లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులను పరిశీలించిన ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,డిసెంబర్02(సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ లోని శ్రీరామకాలనీలో రూ.44 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు.కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి దృష్టికి ఇటీవల కాలనీలవాసులు రోడ్డు సమస్యలను తెచ్చారు. దీనిపై స్పందించిన కార్పొరేటర్ సంబంధిత అధికారులతో మాట్లాడి సీసీ రోడ్డు పనులు ప్రారంభమయ్యేలా చర్యలు చేపట్టారు. మంగళవారం సీసీ రోడ్డు పనులను ఉప్పల్ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులకు సూచించారు.ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి.ఈ. వినీల్ గౌడ్,ఏఈ రాజ్ కుమార్,మోత్కూరి కృష్ణశర్మ బిక్కుమల్ల అంజయ్యగుప్తా,సల్ల ప్రభాకర్ రెడ్డి, శమీర్పేట్ రాకేష్ రెడ్డి,బిక్కు మల్లసంతోష్ గుప్తా,సంతోష్, బసవరాజు హరిగుప్తా,ప్రశాంత్ రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

# వరి పంటలో దమ్ము చేయడానికి రోటవేటర్ వినియోగించాలి

వ్యవసాయవిస్తరణ అధికారి
ముత్యం తిరుపతి



**మందమర్రి,డిసెంబర్ 02(సూర్యరేఖ)** వరి పంటలో దమ్ము చేయడానికి కేజీవీల్స్ వినియోగించవద్దని,ట్రాక్టర్ ద్వారా లాగు రోటవేటర్ ఉపయోగించి వరి పోలాల్లో దమ్మడం చేయాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి రైతులకు సూచించారు. మంగళవారం మండలంలోని సంగ్రోన్ పల్లి గ్రామంలోని రైతులకు యాసంగి వరి పొలాల్లో దద్దరిల్లించేందుకు సరైన దమ్ము ఎలా చెయ్యాలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ముత్యం తిరుపతి మాట్లాడుతూ... యాసంగి వరి పొలాల్లో నేలని మెరుగుపరచే క్రమంలో దమ్ము చేయుటకు ట్రాక్టర్ ద్వారా నడిచే కేజీ వీల్స్ ఉపయోగించడం ద్వారా అవసరం ఉన్నదానికంటే ఎక్కువగా అడుగు నుండి ఒకటిన్నర అడుగు వరకు భూమిపై పొర పెకిలించబడి భూమికి అందించిన నీరు,పంటకు అందించే ఎరువులు ఎక్కువ లోతులోకి వెళ్లి చేరడం ద్వారా పంటకు అందుబాటులోకి రాదని,అలాగే భూమి నిలువ ఉండి భూమి చౌడుబారుతుందని,మురుగు నీటి వసతి సరిగా లేక పంటలకు దిగుబడుల రూపంలో నష్టం వాటిల్లుతుందని అన్నారు. పవర్ టేక్ ఆఫ్ ద్వారా ట్రాక్టర్‌కు లాగు రోటవేటర్ అనుసంధానించాలని ఇది బ్లేడ్‌లతో వ్యవసాయంలో మట్టిని కత్తిరించి చదును చేయడానికి,కలుపు మొక్కలను తొలగించడానికి, విత్తన పరుపులు సిద్ధం చేయడానికి పల్వరైజ్ చేస్తుందని అన్నారు.ట్రాక్టర్ ద్వారా లాగు రోటవేటర్ ఉపయోగించి వరి పోలాల్లో దమ్ము చేయడం ద్వారా కేవలం 6 నుంచి 9 ఇంచుల భూమిపై పొర మాత్రమే గుల్లగా మారి సరైన వేరు వ్యవస్థ ఏర్పడటమే కాకుండా సమర్థ నీటి,పోషకాల వినియోగం జరిగి భూమి చౌడుబారుట నుండి కాపాడుకొనవచ్చునని, గత పంట అవశేషాలను రోటవేటర్ యంత్రంనకు ఉన్న బ్లేడ్ల ద్వారా కత్తిరించబడి భూమిలో కలిపి వేయబడి భూమి పాటుగా మారుతుందని,తద్వారా పంటలలో అధిక దిగుబడులను పొందవచ్చునని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంగ్రోన్ పల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కంటిని కాపాడుకుందాం.!

విధి నిర్వహణలో సర్వేంద్రియానాం నయనం ప్రధానం..



**నాంపల్లి,హైద్రాబాద్,డిసెంబర్02(సూర్యరేఖ)** టప్పచబుత్రా పోలీస్ స్టేషన్లో మాక్స్ విజన్ హాస్పిటల్ సౌజన్యంతో కుల్సుంపురా అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ మహ్మద్ మునవర్ పర్యవేక్షణలో ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించబడింది. ఉచిత కంటి పరీక్ష శిబిరంలో కుల్సుంపురా అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ మహ్మద్ మునవర్, టప్పాచబుత్ర పోలీస్ స్టేషన్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ డి.వెంకటేశ్వర్లు గుడిమల్కాపు పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ బి.రాజు,గుడిమల్కాపు స్టేషన్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ కె.గురునాథ్,కుల్సుంపురా పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సునీల్ కోరని,కుల్సుంపురా పోలీస్ స్టేషన్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ డి.నాగార్జున సంబంధిత పోలీస్ స్టేషన్,ల సిబ్బంది ఉచిత కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కంటి సంరక్షణలో నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని వారు అన్నారు. అన్ని అవయవాల కంటే కన్ను ప్రధానమైందని,కంటి సంరక్షణలో సరైన జాగ్రత్తలు పాటించకపోతే దీర్ఘకాలిక ప్రభావాలకు గురికావాల్సి వస్తుందన్నారు. విధి నిర్వహణలో సర్వేంద్రియానాం నయనం ప్రధానం అని గుర్తు చేసారు.

## నేడు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం..



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 02 (సూర్యరేఖ)** జిల్లా సంక్షేమ అధికారి మహిళా శిశు, దివ్యాంగుల వయోవృ ద్ధులశాఖ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అంతర్జాతీయ దివ్యాం గుల దినోత్సవం 2025 పురస్కరించుకొని డిసెంబర్ 3న, స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ సింగారం గెట్,నారాయణపేట యందు ఉదయం 9.30 గంటల కు వేడుకలు నిర్వహించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తెలిపారు. కావున జిల్లాలోని దివ్యాంగుల కొరకు పనిచేసే స్వచ్ఛంద సంస్థలు,దివ్యాంగుల సంఘ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయవలసిందిగా సంచిత్ గంగ్వార్ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఒక ప్రకటనలో తెలిపారు.


## చిల్కానగర్ ప్రభుత్వ పాఠశాలకు నలుగురు నూతన ఉపాధ్యాయుల నియామకం..

కార్పొరేటర్ గీత ప్రవీణ్ కు తెలిపిన అధ్యాపక బృందం



**ఉప్పల్,డిసెంబర్ 02(సూర్యరేఖ)** చిలుకానగర్ డివిజన్ ప్రభుత్వ పాఠశాలలో టీచర్ల కొరత ఉన్నదని చిల్కానగర్ ఎంపీపీఎస్ గవర్నమెంట్ స్కూల్ యాజమాన్యం ప్రిన్సిపల్ అంజిరెడ్డి చిల్కానగర్ కార్పొరేటర్ గీత ప్రవీణ్ ముదిరాజ్ దృష్టికి తీసుకువచ్చారు. కార్పొరేటర్ గీత ప్రవీణ్ వెంటనే ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి డీఈవో విజయలక్ష్మిని ఉపాధ్యాయుల కొరత గురించి తెలిపారు. ప్రభుత్వ పాఠశాల పిల్లలకు తరగతులకు ఇబ్బంది కలుగుతుందని వెంటనే కొత్త టీచర్లను ఏర్పాటు చేసి పిల్లల చదువుకు ఇబ్బంది కలగకుండా చూడాలని, చెప్పిన వెంటనే డీఈవో విజయలక్ష్మి నలుగురు నూతన ఉపాధ్యాయులను చిలుకానగర్ ప్రభుత్వ పాఠశాలకు డిప్యూటేషన్ పై వేయడం జరిగింది. వెంటనే స్పందించిన డీఈఓ విజయలక్ష్మి, ఉప్పల్ శాసనసభ్యులకు బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్,లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు

# హబ్సిగూడ శ్రీఅభయాంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా హనుమత్ వ్రతం,ప్రత్యేక పూజలు





**ఉప్పల్,డిసెంబర్ 02(సూర్యరేఖ)** విశ్వావసు నామ సంవత్సర మార్గశిరశుద్ధ ద్వాదశి ఉపరి త్రయోదశి పురస్కరించుకొని హబ్సిగూడలోని శ్రీఅభయాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం హనుమత్ వ్రతం సందర్భంగా ప్రత్యేక పూజకార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అభయాంజనేయ స్వామి,శివ పంచాయతన స్వామి,శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి,లకు పంచామృత సహిత నానావిధ సుగంధ ద్రవ్యాలచే అభిషేకం,లక్ష తులసి దళాలచే అర్చన జరిగింది.ఉదయం10 శ్రీహనుమత్ వ్రతం మండపారాధన పంపానది కలశస్థాపన,వ్రత కథలు ఆచరించి తీర్థప్రసాద వితరణ,స్వామివారి మహా ప్రసాదం తదుపరి అన్నప్రసాద వితరణ జరిగింది.ఈ కార్యక్రమంలో ఈ.ఓ.వెంకన్న ఆలయం కమిటీ సభ్యులు అంజయ్యగుప్త రఘునాథ్ రెడ్డి, ధర్మేంద్ర నాయక్ (ధర్మా),నందం సంతోష,అర్చకులు రవీందర్ శర్మ, సంతోష్ శర్మ,రాజేశ్వరీ,తదితరులు పాల్గొన్నారు.

# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఏసిపి

**ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగేందుకు సహకరించాలి..**
**బెల్లంపల్లి ఏసిపి రవికుమార్**





**బెల్లంపల్లి,డిసెంబర్02(సూర్యరేఖ)**సార్వత్రిక సాధారణ సర్పంచ్,వార్డు సభ్యుల ఎన్నికల నేపథ్యంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు పోలీసు విభాగానికి సహకరించాలని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ తెలిపారు.మంగళవారం తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలైన తాండూర్,అచలాపూర్ కేంద్రాలను ఏసిపి పరిశీలించారు.ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంతవరకు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని,ఎవరు అతిక్రమించినా చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సామాజిక వేదికల్లో రెచ్చగొట్టే వీడియోలు,సందేశాలు పెట్టరాదని,అలాంటి విషయాలు గుర్తించిన వెంటనే సంబంధిత గ్రూపు నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఎన్నికల కోడ్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉల్లంఘించకూడదని, స్వేచ్ఛాయుతంగా ప్రతీ ఓటరు ఓటు వేసే వాతావరణం కల్పించబడుతుందని చెప్పారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శాతం వంద పోలింగ్‌కు ప్రజలన్నీ సహకరించాలని కోరారు.ఈ పరిశీలన కార్యక్రమంలో తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవయ్య, స్థానిక ఎస్సై కిరణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు

# బెల్లంపల్లి రోడ్డు వెడల్పు బాధితుల ఆవేదన

**కూల్చివేతలు తక్షణం ఆపాలని డిమాండ్..**
**సబ్ కలెక్టర్ మనోజ్ కు వినతి పత్రం**



**బెల్లంపల్లి,డిసెంబర్ 02(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలో రోడ్డు వెడల్పు పేరుతో పలు ప్రాంతాల్లో మున్సిపల్ అధికారులు మార్కింగ్‌లు వేసి దుకాణాలు,ఇండ్లను కూల్చివేయడం వల్ల చిన్నచిన్న వ్యాపారులు,తోపుడు బండ్లు పెట్టుకునేవారు,పూలు కూరగాయలు అమ్ముకునేవారు టిఫిన్,టీహోటళ్ళు, చికెన్ చేపల వ్యాపారులు వేలాది మంది జీవనోపాధి కోల్పోయి దిక్కులేని స్థితికి చేరుకున్నారు.భూ సేకరణ చట్టం2013 నిబంధనలు పట్టించుకోకుండా దౌర్జన్యంగా కూల్చివేతలు చేస్తున్నారని బాధితులు సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు.గతంలో కూడా ఇలాంటి చర్యల వల్ల ప్రజలు వలసలు వెళ్లినట్టు గుర్తు చేస్తూ,మళ్లీ అదే పరిస్థితి రాకూడదని కోరారు.పోరాట కమిటీ డిమాండ్లు కూల్చివేతలు, బెదిరింపులు తక్షణం ఆపాలి.పట్టణ మాస్టర్ ప్లాన్ బహిర్గతం చేయాలని,అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయాలని,నష్టపోయిన వారికి భూసేకరణ చట్టం 2013 ప్రకారం నష్టపరిహారం,పునరావాసం ఇవ్వాలని,అభివృద్ధికి ప్రత్యామ్నాయ మార్గాలు చూడాలని కలెక్టర్ ని కోరారు.ఈ కార్యక్రమంలో సంకే రవి జిల్లా కార్యదర్శి,చల్లూరి దేవదాస్ కన్వీనర్ తో పాటు పోరాట కమిటీ నాయకులు,బాధితులు పాల్గొన్నారు.

# రామంతపూర్ చిన్న చెరువు అభివృద్ధి కోసం నిధులు కేటాయించండి

**కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు**



**ఉప్పల్,డిసెంబర్ 02(సూర్యరేఖ)** రామంతపూర్ డివిజన్ పరిధిలోని చిన్న చెరువు కట్టను అత్యవసరంగా అభివృద్ధి చేయాలని కోరుతూ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు జెడ్సి ఆఫీస్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఎస్సీ అశోక్ రెడ్డితో కలిసి అధికారులకు వినతిపత్రం సమర్పించారు. చెరువు కట్ట రిటైనింగ్ వాల్‌ను మరో ఐదు ఫీట్లు ఎత్తు పెంచడంతో పాటు,ప్రస్తుత చెరువుగట్టు వాకింగ్ ట్రాక్‌ను ఎర్రమట్టితో సమంగా నింపి పునర్నిర్మాణం చేయాలని కోరారు. స్థానిక ప్రజల సౌకర్యార్థం సీనియర్ సిటిజన్స్‌కు సిట్‌ఔట్స్,పిల్లలు మరియు పెద్దల కోసం ఓపెన్ జిమ్,మెరుగైన వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.అవసరం అయితే,చెరువు అభివృద్ధి పనుల కోసం ఎంపీ నిధులను కూడా తీసుకొచ్చేలా చర్యలు తీసుకుంటానని కార్పొరేటర్ శ్రీవాణి వెంకట్రావు తెలిపారు.

## శాంతిగని గనిలో ఏఐటీయూసీ పరిశీలన..



**బెల్లంపల్లి,డిసెంబర్02(సూర్యరేఖ)**శాంతిగని గనిలో ఇరవై ఐదురోజులుగా బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయిన నేపథ్యంలో,ఏఐటీయూసీ బెల్లంపల్లిశాఖ కార్యదర్శి దాగం మల్లేష్ నాయకత్వంలో గనిలో లోతుగా పరిశీలన నిర్వహించారు.ఉత్పత్తి నిలిచిపోవడానికి కారణాలు, గని భద్రతా పరిస్థితులు,ఉత్పత్తి స్థితిని ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.బొగ్గు ఉత్పత్తిని త్వరగా పునఃప్రారంభించేలా కార్మికులు,అధికారులకు సూచనలు చేశారు. ఈ పరిశీలనలో శాంతిగని గని ఫిట్ కార్యదర్శి దాసరి తిరుపతి బెల్లంపల్లిశాఖ ఉపాధ్యక్షుడు బియ్యాల వెంకటస్వామి,కాశీపేట రెండవ గని కార్యదర్శి శ్రీనివాస్,శాఖనిర్వహణ కార్యదర్శి మంతెన రమేష్,వర్క్‌మెన్ పరిశీలకుడు పొట్ల రాయలింగు,గని కమిటీ సభ్యుడు దాడి రమేష్ పాల్గొన్నారు.

## నెహ్రూనగర్ కమ్యూనిటీ హాల్ అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు



**ఉప్పల్,డిసెంబర్ 02(సూర్యరేఖ)** రామంతాపూర్ డివిజన్ నెహ్రూనగర్ కమ్యూనిటీ హాల్ లో జరుగుతున్న సిసి ఫ్లోరింగ్ పనులను మంగళవారం కార్పొరేటర్ బండారు శ్రీవాణీ వెంకట్ రావు పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పనులను త్వరగా పూర్తి చేసి స్థానికుల అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్ కు సూచించారు.ఈ కార్యక్రమములో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ మహేందర్,బీజేపీ సీనియర్ నాయకులు బండారు వెంకట్ రావు, ముత్తినేని జగదీష్,తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన గడ్డం రవికుమార్



**ఉప్పల్,డిసెంబర్02(సూర్యరేఖ)** మహబూబ్ నగర్ జిల్లా మక్తల్ లో అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరితో మర్యాదపూర్వకంగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్ కలిశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఘనంగా సత్కరించి రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావిస్తూ తెలుపుతూ ధన్యవాదాలు తెలిపారు. జరగబోయే స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా గడ్డం రవికుమార్ కు సూచించినట్లు ఆయన తెలిపారు.ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల్ని ప్రజలకు చేరువైన చూడాలని సూచించినట్లు గడ్డం రవికుమార్ తెలిపారు.

## నేటి నుంచి మూడో విడత నామినేషన్ల ప్రక్రియ..

**ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా**



**కొల్చారం,డిసెంబర్02 (సూర్యరేఖ)** కొల్చారం మండలవ్యాప్తంగా మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికల బుధవారం నుండి నిర్వహిస్తామని ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా తెలిపారు. మొత్తం 21గ్రామ పంచాయతీలకు గాను192 వార్డు సభ్యులకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఆమె తెలిపారు. ఉదయం 10:30 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఎంపీడీవో కార్యాలయం వద్ద నామినేషన్లు స్వీకరిస్తామని నామినేషన్ల కోసం 6 కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల నిబంధనల మేరకు తమ నామినేషన్లు దాఖలు చేయాలని సూచించారు.

# పసుపు అంటిన పది నోటు ఎక్కడ?





కంటెంట్ ఉంటే చాలు హీరోహీరోయిన్లను పట్టించుకోకుండా సినిమాను ఆదరిస్తారు తెలుగు ప్రేక్షకులు. అందుకే ఈ మధ్యకాలంలో స్టార్స్‌ని కంటె కంటెంట్‌ని నమ్ముకొని సినిమాలను తెరకెక్కిస్తున్నారు. అలా ఓ డిఫరెంట్ కంటెంట్‌తో రాబోతున్న చిత్రమే 'పైసావాలా'. అధ్విక్ అలియాస్ రాజేష్ బెజ్జంకి, శ్రీధర్, సృజనక్షిత, పి. అన్ను ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి కె. నవీన్ తేజస్ దర్శకత్వం వహిస్తున్నారు. ఏఆర్ ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫైవ్ ఎలిమెంట్స్ క్రియేషన్స్, , వీకేఎం మూవీస్ బ్యానర్లపై నూనెల పైడిరాజు, కె. నవీన్ తేజస్, పిజె దేవి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన పాటలకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది. ఇక తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ని ప్రముఖ గీత రచయిత చంద్రబోస్ రిలీజ్ చేసి చిత్రబృందానికి ఆల్ ది బెస్ట్ చెప్పారు. ట్రైలర్ విషయానికొస్తే..'హవాలా నోటు తీసుకొస్తున్న ఎమ్మెల్యే బామ్మర్దికి యాక్సిడెంట్ అయింది. ఆ తర్వాత ఫోన్, పర్సు మిస? అయింది. అందులోనే హవాలా నోటు ఉంది. ఆ పని నీవల్లే అవుతుందంటూ' ఓ మహిళ..హీరోకి చెప్పే సీన్‌తో ఆసక్తికరంగా ప్రారంభం అయింది. పసుపు అంటిన పది రూపాయల నోటు కోసం వేరు వేరు గ్యాంగులు తిరగడం.. ఈక్రమంలో బెదిరింపులు, హత్యలు.. కొత్త కొత్త పాత్రల ఎంట్రీతో ఆద్యంతం ఆకట్టుకునేలా సాగింది. చివరిలో తొమ్మిది పాత్రలను చూపిస్తూ..వీరిలో అపరాధి ఎవరంటూ సినిమాపై ఆసక్తిని పెంచేశారు. ఈ చిత్రానికి నగేశ్ గౌరీష్ సంగీతం అందించగా, గౌతం వాయిలాడ సినిమాటోగ్రాఫర్‌గా, ఎంజే సూర్య ఎడిటర్‌గా వ్యవహరించారు. డిసెంబర్ 12న విడుదల కానుంది.

# నా రిటైర్మెంట్ అప్పుడే... వెల్లడించిన కమల్ హాసన్



71 ఏళ్ల వయసులోనూ వరుస సినిమాలతో దూసుకెళ్తున్నాడు విశ్వనటుడు కమల్ హాసన్. యంగ్ హీరోలకు ధీటుగా ఏడాదికో సినిమా రిలీజ్ చేస్తున్నాడు. ఇటీవల ఆయనను రాజ్యసభ పదవి వరించిన సంగతి తెలిసిందే. దీంతో ఆయన సినీ కెరీర్‌పై రకరకాల పుకార్లు వచ్చాయి. ఇక ఆయన సినిమాల్లో నటించబోరనే వార్తలు కూడా వినిపించాయి. ఈ నేపథ్యంలో తన రిటైర్మెంట్ పై తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఏదైనా ఓ మంచి సినిమా తీసి రిటైర్మెంట్ అవుతానని చెప్పారు. తాజాగా ఆయన నటి మంజు వారియర్‌తో కలిసి కేరళలో అర్ట్ అండ్ లిటరేచర్‌పై జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన పదవి విరమణపై ఎదురైన ప్రశ్నకు పైవిధంగా సమాధానం చెప్పారు. 'నన్ను రిటైర్ అవ్వమని ఎవ్వరూ అడగడం లేదు. కానీ కొన్నిసార్లు నాకే ఇక సినిమాలు ఆపేయాలనిపిస్తుంది. ముఖ్యంగా నా నుంచి వచ్చిన సినిమా బాక్సాఫీస్ వద్ద బోల్తాపడిన ప్రతిసారి అలానే అనిపిస్తుంది. కానీ నా శ్రేయోభిలాషులు, అభిమానులు మాత్రం సినిమాలు ఆపోద్దని చెబుతున్నారు. 'ఒక మంచి సినిమా తీసి సినిమాలు ఆపేయండి' అని సలహాలు ఇస్తున్నారు. నేను కూడా అలాంటి ఓ మంచి సినిమా కోసమే ఎదురు చూస్తున్నాను' అని కమల్ చెప్పుకొచ్చాడు. మొత్తానికి ఓ బ్లాక్ బస్టర? సినిమా తీసి సినీ కెరీర్‌కి గుడ్‌బై చెప్పాలని కమల్ భావిస్తున్నాడు. మరి ఆ చిత్రం ఎప్పుడొస్తుందో చూడాలి. ఇటీవల ఆయన 'థగ్‌లైఫ్'తో ప్రేక్షకుల ముందుకు రాగా.. అది ఘోరంగా విఫలం అయింది. ప్రస్తుతం ఆయన చేతిలో కల్కి 2 చిత్రం ఉంది. అలాగే లోకేష్ కనగరాజ్‌తో విక్రమ్ 2 కూడా తెరకెక్కించే ప్రయత్నాల్లో ఉన్నాడు. మరోవైపు రజనీకాంత్ హీరోగా ఓ సినిమాను నిర్మించబోతున్నాడు. ఈ చిత్రానికి ఇంకా దర్శకుడు ఖరారు కాలేదు.

# 'సైకో సిద్ధార్థ'గా నందు.. బోల్డ్‌గా ట్రైలర్




టాలీవుడ్ యువ నటుడు నందు, యామిని భాస్కర్ జంటగా నటిస్తున్న సినిమా 'సైక్ సిద్ధార్థ'. మీలాంటి యువకుడి కథ అనేది ఉపశీర్షిక. అడల్ట్ కామెడీతో తెరకెక్కుతున్న ఈ మూవీకి వరుణ్ రెడ్డి దర్శకత్వం వహిస్తుండగా ప్రియాంక రెబెకా శ్రీనివాస్, సాక్షి అత్రి, మౌనిక తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. నిర్మాత శ్యామ్ సుందర్ రెడ్డితో పాటు నందు కూడా ఈ చిత్ర నిర్మాణంలో భాగస్వామిగా ఉన్నారు. ఈ చిత్రం డిసెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ చూస్తుంటే అడల్ట్ కామెడీగా ఈ చిత్రం రాబోతుందని తెలుస్తుంది. ఎక్కువగా బూతులతోనే ట్రైలర్‌ను నింపేశారు.

# 'యానిమల్' సినిమా ఆఫర్ వచ్చి ఉంటే నో చెప్పేదాన్ని



బాలీవుడ్ నటి రసిక దుగల్ మరోసారి తన సంచలన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచింది. పితృస్వామ్యాన్ని ప్రోత్సహించే సినిమాలను తాను ఎప్పటికీ అంగీకరించబోనని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా బాలీవుడ్‌లో భారీ విజయం సాధించిన 'యానిమల్' లవంటి సినిమా ఆఫర్ తనకు వస్తే తాను 'నో' చెప్పేదానినని తెలిపింది. 'మీర్జాపూర్', 'ఢిల్లీ క్రైమ్' వంటి పాపులర్ వెబ్ సిరీస్‌లతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న రసిక దుగల్.. సినిమాలను ఎంచుకునే విషయంలో తన విధానాన్ని తాజాగా ఒక ఇంటర్వ్యూలో పంచుకుంది. నేను ఎంచుకునే ప్రతి సినిమా యొక్క రాజకీయాలు నాకు చాలా ముఖ్యం. కేవలం పైపైన చూడడం కాకుండా, అది నా నిర్ణయాలకు మూలస్తంభంగా నిలుస్తుంది. ఒకవేళ నాకు 'యానిమల్' వంటి సినిమాలో అవకాశం వచ్చి ఉంటే దానికి నేను ఖచ్చితంగా 'నో' చెప్పేదాన్ని. ఎందుకంటే పితృస్వామ్యాన్ని ప్రోత్సహించే ప్రాజెక్ట్‌ను నేను ఒకరోజు అంగీకరిస్తానేమోననేదే నా అతిపెద్ద భయం అని రసిక దుగల్ అన్నారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

# ప్రభాస్ ది రాజా సాబ్.. అత్తారింటికి దారేది నటుడి స్పెషల్ పోస్టర్..!



రెబల్ స్టార్ ప్రభాస్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తోన్న చిత్రం " ది రాజా సాబ్". ఈ రొమాంటిక్ హారర్ కామెడీ చిత్రానికి మారుతి దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన టీజర్, సాంగ్స్‌కు ఆడియన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా ఈ సినిమా థియేటర్లలో సందడి చేయనుంది. ఈ చిత్రంలో అత్తారింటికి దారేది నటుడు బోమన్ ఇరానీ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఇవాళ ఆయన బర్త్ ?డే కావడంతో మేకర్స్ ప్రత్యేక పోస్టర్ రిలీజ్ చేశారు. ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ మూవీ టీమ్ స్పెషల్ పోస్టర్ పంచుకున్నారు. ఈ సినిమాలో సైకియాట్రిస్ట్, హిప్నాటిస్ట్, పారానార్మల్ ఇన్వెస్టిగేటర్‌గా బొమన్ ఇరానీ ప్రేక్షకులను ఆకట్టుకోనున్నారు. కాగా.. ఇందులో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌లో టీజీ విశ్వప్రసాద్,కృతి ప్రసాద్ నిర్మించారు. ఈ మూవీ జనవరి 9న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయనుంది. ఈ సినిమాకు తమన్ సంగీతమందిస్తోన్న సంగతి తెలిసిందే.



# లెజెండరీ దర్శకుడు వి. శాంతారామ్‌పై బయోపిక్.. హీరో ఎవరంటే.!

బాలీవుడ్ సినీ చరిత్రలో సుప్రసిద్ధ దర్శకుడు, నటుడు అయిన దిగ్గజ చలనచిత్ర నిర్మాత వి. శాంతారామ్ జీవితం వెండితెరపై ఆవిష్కృతం కానుంది. ఆయన జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కనున్న ఈ బయోపిక్‌లో ప్రముఖ బాలీవుడ్ యువ నటుడు సిద్ధాంత్ చతుర్వేది టైటిల్ రోల్‌లో నటించనున్నారు. ఈ బయోగ్రాఫికల్ డ్రామాకు 'వి. శాంతారామ్' అనే పేరును ఖరారు చేశారు. ఈ చిత్రానికి అభిజీత్ శిరీష్ దేశ్‌పాండే దర్శకత్వం వహించబోతుండగా.. రాహుల్ కిరణ్ శాంతారామ్, సుభాష్ కాలే మరియు సరిత అశ్విన్ వర్దే సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రం వి. శాంతారామ్ యొక్క అద్భుతమైన సినీ ప్రయాణాన్ని చూపించనుంది. సైలెంట్ యుగం (మూకీ సినిమాల కాలం) నుంచి టాకీలు (శబ్దంతో కూడిన సినిమాలు) ఆపై కలర్ సినిమా యుగం వరకు ఆయన చేసిన కృషి, దర్శకుడిగా, నిర్మాతగా ఆయన ఘనమైన ప్రస్థానాన్ని ఈ చిత్రం తెరకెక్కించనుంది. 1901 నవంబర్ 18, 1901లో మహారాష్ట్రలోని కోల్హాపూర్‌లో జన్మించిన వి. శాంతారామ్ 1921లో నటుడిగా వెండితెరపై అడుగుపెట్టాడు. అనంతరం నటనతో పాటు మొత్తం 55కి పైగా సినిమాలకు దర్శకత్వం వహించాడు. ప్రభాత్ ఫిల్మ్ కంపెనీ (1929), రాజ్‌కమల్ కళామందిర్ (1942) లాంటి సంస్థలు స్థాపించి 92 సినిమాలకు పైగా నిర్మాతగా వ్యవహరించాడు. శాంతారామ్ సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం అతడిని దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు (1985), పద్మవిభూషణ్ (1992 మరణానంతరం) లతో సత్కరించింది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,